వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 8, ఆగష్టు 2025 16 పేజీలు







# టెండర్‌ల నిర్వహణలో ఇద్దరిదే 'కీ' రోల్..!

- టెండరుదారుడికి దుకాణం వచ్చేలా మాస్టర్ ప్లాన్
- నేనొక్కడినే కాదు పోతే అందరం పోవాల్సిందే..
- ఆలయంలో తోటి సిబ్బందిని బెదిరిస్తున్న వైనం..?
- కూపి లాగుతే బయటకొస్తున్న నిప్పులాంటి నిజాలు..
- కమీషనర్‌ను కవర్ చేస్తానంటున్న నేనే రాజు నేనే మంత్రి
- మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడిన చర్యలు శూన్యం..

2 లో..

కాళేశ్వరం, ఆగష్టు 7, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న కీలక ఉద్యోగి లీలలు ఒక్కటొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పటికే కాళేశ్వరంకు చెందిన కొంతమంది సదరు ఉద్యోగి నిర్వాకం పట్ల కమీషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్న దేవాదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టకుండా చోద్యం చూడడంలో ఆంతర్యం ఏంటోనని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.


జంక్షన్ జామ్...

# ప్రైవేట్ వాహనాల ఇష్టారాజ్యం

2వ పేజీలో...

**ఆదివాసీల ఆరాధ్య దైవాన్ని కమ్మేస్తున్న భారీ క్రేన్లు... కొమరంభీం విగ్రహం చుట్టూ వాహనాల పార్కింగ్...**

**కొమరంభీం జంక్షనా... లేకా.. ప్రైవేటు వాహనాల పార్కింగ్ స్థలమా ప్రశ్నిస్తున్న ఆదివాసీలు...**



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి, అమరుడైన గిరిజనుల ఆరాధ్య దైవం కొమరం భీముని విగ్రహం భారీ వాహనాల పార్కింగ్ చాటున కనుమరుగవుతోంది. కొమురం భీమ్ విగ్రహాన్ని భారీ వాహనాలు చుట్టూ కమ్మేస్తున్నట్లు ఆదివాసీల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఐటీడీఏ కూతవేటు దూరంలో కొమరం భీమ్ విగ్రహం జంక్షన్ జామ్ అవుతున్న ఐటిడిఏ ప్రేక్షక పాత్ర పోషిస్తుంది. పుట్టగొడుగుల్లా వెలుస్తున్నబహుళ అంతస్తుల నిర్మాణాలు నిలుపుదల చేయడంలో సంబంధిత అధికారులు వైఫల్యం చెందుతున్నారు. ఆగస్ట్ 09 గుర్తుకు తెచ్చుకొని జై అనే కొన్ని ఆదివాసీ సంఘాల వలన కొమురం భీముని ఆశయాలు ఆవిరవుతున్నాయి.

## చేనేత ఉత్పత్తులు మరింత ఆదరణ పొందేలా ఉండాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

2లో...



## చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలి

కలెక్టర్ డాక్టర్ సత్య శారద

2లో...



# చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో,ప్రభాత వార్త : ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సదుపాయాలను వినియోగించుకొని చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని!!జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత శాఖ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ కొత్తవాడ ఇందిరాగాంధీ విగ్రహం నుండి కెమిస్ట్ భవన్ వరకు నిర్వహించిన ర్యాలీను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. అనంతరం కెమిస్ట్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ చేనేత వృత్తి జీవనోపాధి కాదు, భారత సంస్కృతిని ప్రతిబింబించే ప్రతీక అని అన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగం అత్యధిక జనాభాకు ఉపాధి కల్పిస్తూ దేశంలోని మొత్తం వస్త్ర ఉత్పత్తిలో 19!! భాగస్వామ్యం కలిగియున్నదన్నారు. ప్రపంచం అన్ని రంగాల్లో వేగంగా మారుతున్న నేపథ్యంలో చేనేత రంగం కూడా సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి అనేక కష్టాలు పడే వారని, నేడు ఆన్‌లైన్ మార్కెట్లు, డిజిటల్ పోర్టల్స్ ప్రభుత్వ వేదికలు వంటి అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ మార్పులను అంగీకరించి, తరం నుండి తరం వరకు నైపుణ్యాన్ని కొనసాగించడమే కాకుండా, ఆదాయాన్ని పెంపొందించే దిశగా చేనేత కుటుంబాలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.చేనేత వృత్తులు కనుమరుగు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత చేనేత కార్మికులపై ఉందన్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా మన ప్రాంతానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉండేలా డిజైన్తో వస్తువు తయారు చేసి ఇతర రాష్ట్రాల దేశ



ప్రముఖులు సందర్శించినప్పుడు బహూకరించవచ్చన్నారు.ఇప్పటికే వరంగల్ జిల్లా ఉత్పత్తులు జిఐ ట్యాగ్ పొందాయని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. వినూత్నమైన డిజైన్స్‌తో ఉత్పత్తులను నేస్తే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఇటీవల మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్ నగరాన్ని సందర్శించినప్పుడు వరంగల్ దర్రితో కూడిన జ్ఞాపకాలను అందించడం జరిగిందన్నారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్లో చేనేత ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేసి చేనేత ఉత్పత్తులు విక్రయించేలా ప్రోత్సహించడం జరుగుతున్నదని అన్నారు. జిల్లాలో 2300 మంది నేత కార్మికులు ఉన్నారని, చేనేత రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు.ఈ సందర్భంగా చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు. చేనేత కార్మికులను ఘనంగా సన్మానించి, చేనేత పై నిర్వహించిన వక్తృత్వ ఉపన్యాస పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బసవరాజు కుమార్, జెడ్పిసిఈఓ రామిరెడ్డి, జిల్లా చేనేత జౌళి అధికారి శ్రీకాంత్ రెడ్డి , చేనేత సంఘాల నేతలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు





## చేనేత ఉత్పత్తులు మరింత

# ఆదరణ పొందేలా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : మార్కెట్లో డిమాండ్ కు అనుగుణంగా చేనేత ఉత్పత్తులను తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేనేతలకు సూచించారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కాళోజీ సెంటర్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు చేనేత నడక ( హ్యాండ్లూమ్ వాక్) కార్యక్రమాన్ని నిర్వహించారు. చేనేత నడక ను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో 800 మంది నేత కార్మికులు ఉన్నారని చేనేత రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీ కూడా ప్రభుత్వం చేసిందన్నారు. చేనేతను ప్రోత్సహించే విధంగా సలహాలు సూచనలు చేశారని తెలిపారు. చేనేత కార్మికులు తయారు చేస్తున్న బెడ్ షీట్స్, టవల్స్, ఇతరత్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఇంకా ఏవైనా ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఇతర సంస్థలు స్కూల్స్, గురుకులాలు, హాస్పిటల్స్ ఉన్నాయి కాబట్టి వాటికి కూడా డైరెక్ట్ గా చేనేత ద్వారా అందించే వీలు ఉందా అనేది ఆలోచిస్తామన్నారు. చేనేత ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాలకు సంబంధించిన టెస్కో స్టాల్స్ ను నెలకోసారి ఐడీఓసీలో పెట్టాలన్నారు. జిల్లాలో చేనేత ఉత్పత్తులు తయారవుతున్నాయని అందరికీ తెలియజెప్పేందుకు స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి దాదాపుగా 500 మంది వరకు ప్రజలు కలెక్టరేట్‌కు వస్తుంటారని, జిల్లాలో చేనేత ఉత్పత్తులు తయారవుతున్న విషయం వారికి కూడా తెలియాలన్నారు. మార్కెట్ లో వేటికి మంచి ఆదరణ ఉందో వాటిని చేనేతలు ఉత్పత్తి చేయాలని సూచించారు. మార్కెట్లో వేటికి డిమాండ్ ఉందో వాటి గురించి చేనేత కార్మికులు తెలుసుకోవాలని కోరారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా స్కిల్ డెవలప్మెంట్ ట్రెనింగ్ ప్రోగ్రామ్స్ ఇచ్చేవిధంగా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా చేనేత సంబంధించిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు. చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యతను ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు. చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. చేనేత పై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో విజేతలైన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయలక్ష్మి , చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## జంక్షన్ జామ్...

# ప్రైవేట్ వాహనాలను ఇష్టారాజ్యం

### ఆదివాసీల ఆరాధ్య దైవాన్ని కమ్మేస్తున్న భారీ క్రేన్లు...
### కొమరంభీం విగ్రహం చుట్టూ వాహనాల పార్కింగ్...
### కొమరంభీం జంక్షనా... లేకా..
### ప్రైవేటు వాహనాల పార్కింగ్ వాహనాల స్థలమా
### ప్రశ్నిస్తున్న ఆదివాసీలు...

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి, అమరుడైన గిరిజనుల ఆరాధ్య దైవం కొమరం భీముని విగ్రహం భారీ వాహనాల పార్కింగ్ చాటున కనుమరుగవుతోంది. కొమురం భీమ్ విగ్రహాన్ని భారీ వాహనాలు చుట్టూ కమ్మేస్తున్నట్లు ఆదివాసీల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఐటీడీఏ కూతవేటు దూరంలో కొమరం భీమ్ విగ్రహం జంక్షన్ జామ్ అవుతున్న ఐటిడిఏ ప్రేక్షక పాత్ర పోషిస్తుంది. పుట్టగొడుగుల్లా వెలుస్తున్నబహుళ అంతస్తుల నిర్మాణాలు నిలుపుదల చేయడంలో సంబంధిత అధికారులు వైఫల్యం చెందుతున్నారు. ఆగస్ట్ 09 గుర్తుకు తెచ్చుకొని జై అనే కొన్ని ఆదివాసీ సంఘాల వలన కొమురం భీముని ఆశయాలు ఆవిరవుతున్నాయి. ఆదివాసీల అభివృద్ధికి చేయుతను అందించే ఐటిడిఏ ఆదివాసి చట్టాలను అపహాస్యం చేస్తున్న అధికారుల తీరుకినిదర్శనంగా నిలుస్తున్న ఘటన ఇది.విషయం పూర్వాపరాలలోకి వెళితే... ఏటూరునాగారం మండల కేంద్రంలోని "వై"జంక్షన్ కేంద్రంగా కొమరంభీం విగ్రహావిష్కరణ ఆదివాసీ సంఘాలు ఏర్పాటు చేశాయి. ఈ విగ్రహం చుట్టూ నిత్యం పదుల సంఖ్యలో భారీ వాహనాలు నిలిపి విగ్రహం కనబడకుండా చేస్తున్నారని ఆదివాసి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మించిన బహుళ అంతస్తుల వ్యాపారులు తమ వాహనాలను అనధికారికంగా కొమరం భీం విగ్రహం చుట్టూ నిలుపుదల చేస్తున్నారని ఆదివాసీ ప్రజా సంఘాలు కన్నెర్ర చేస్తున్నాయి.ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ నిర్మించిన అనేక వ్యాపార సముదాయాలు,హోటల్లు, షాపింగ్ మాల్స్ కి వచ్చే కొనుగోలుదారులతో నిత్యం రద్దీగా ఉండే ఈ కొమురం భీం విగ్రహం ఉన్న జంక్షన్ వాహనాల పార్కింగ్ స్థలంగా మారిపోతుంది.అంతర్రాష్ట్ర సరిహద్దులను కలిపే 163వ జాతీయ రహదారి పై ఉన్న కొమరం భీముని విగ్రహం చుట్టు భారీ క్రేన్లు నిలుపుతున్నా... సంబంధిత శాఖ అధికారులు మౌనం వహిస్తున్నారు.

### అమలుకు నోచుకోని ఎల్టీఆర్ 1/59 చట్టం..

ఏటూరునాగారం ఐటీడీఏ అధికారుల మౌనం ఆదివాసీల అభివృద్ధికి పెను ప్రమాదంలోకి నెట్టబోతుంది ..ఏజెన్సీ మండలాల్లో కొందరు తహసిల్దార్లు ఎల్టీఆర్ చట్టం అమలు చేయడంలో అవగాహన రాహిత్యం వ్యక్తం అవుతుంది.ఏజెన్సీ మండలాల్లో పుట్టగొడుగుల వెలుస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాలపై సంబంధిత అధికారుల చర్యలు శూన్యంగా ఉన్నాయి.

### ఆదివాసీ సంఘాలను ప్రశ్నిస్తున్న...

కొమురం భీమ్ జంక్షన్ ను చుట్టుముట్టిన వాహనాలు.కొమురం భీమ్ విగ్రహమును భారీ వాహనాలతో చుట్టుముట్టినా ...ఆదివాసి సంఘాలల్లో చలనం లేదని ఆదివాసీలు ప్రశ్నిస్తున్నారు. ఏటూరునాగారం కొమరం భీమ్ జంక్షన్ మాయం చేయడానికి కొందరు రాజకీయ వ్యక్తులు చేస్తున్న ప్రయత్నాలు తెలుసుకోవడంలో వైఫల్యం చెందుతున్నారని ఆవేదన చెందుతున్నారు. ఏజెన్సీలో 1/70 చట్టం గౌరవం అంటూనే ఆ చట్టం అమలు చేయకుండా అడ్డుపడుతున్న వారితో సంఘాలు జతకడుతున్నాయని ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికీ అయిన ఆదివాసీ సంఘాలు ఆలోచన చేసి ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీమ్ జంక్షన్ చుట్టూ వాహనాల పార్కింగ్ తొలగించేలా శాశ్వత చర్యలు తీసుకునేలా ఐటిడిఏ అధికారులకు తెలియ చేయాలనీ ఆదివాసీ ప్రజానీకం కోరుతోంది.



# టెండర్‌ల నిర్వహణలో ఇద్దరిదే 'కీ' రోల్..!

- టెండరుదారుడికి దుకాణం వచ్చేలా మాస్టర్ ప్లాన్
- నేనొక్కడినే కాదు పోతే అందరం పోవాల్సిందే..
- ఆలయంలో తోటి సిబ్బందిని బెదిరిస్తున్న వైనం..?
- కూపి లాగుతే బయటకొస్తున్న నిప్పులాంటి నిజాలు..
- కమీషనర్‌ను కవర్ చేస్తానంటున్న నేనే రాజు నేనే మంత్రి
- మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడిన చర్యలు శూన్యం..

### కాళేశ్వరం, ఆగస్టు 7, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న కీలక ఉద్యోగి లీలలు ఒక్కటొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పటికే కాళేశ్వరంకు చెందిన కొంతమంది సదరు ఉద్యోగి నిర్వాకం పట్ల కమీషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్న దేవాదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టకుండా చోద్యం చూడడంలో ఆంతర్యం ఏంటోనని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికే 'ప్రభాతవార్త' సదరు ఉద్యోగి నిర్వాకం పట్ల అతను చేసిన అవినీతి అక్రమాల పట్ల తేటతెల్లంగా ప్రచురించింది. ఆలయంలో కింది స్థాయి సిబ్బందిని సైతం బెదిరింపులకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పోతే నేనొక్కడినే కాదు మిమ్మల్ని కూడా ఇరికిస్తా అంటూ బెదిరించినట్లు సమాచారం. కమీషనర్‌ను సైతం ఇట్టే కవర్ చేస్తా వార్తలు రాసుకుంటే రాసుకొని నాకేంటి నాకు అండదండలు అన్ని ఉన్నాయనే భింకంతో సదరు ఉద్యోగి ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఇటీవల కాలంలో జరిగిన సరస్వతి పుష్కరాల కాలంలో చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడిన వీడియో సైతం వైరల్ అవుతుంది. గతంలో ఆలయానికి బాస్‌గా వ్యవహరించిన సమయంలో కూడా అనేక అవినీతి అక్రమాలు చేసినట్లు తెలుస్తోంది. శివయ్య సన్నిధిలో ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగి వ్యవహారం పట్ల స్థానికులు, భక్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఉద్యోగాల నియామకంలో, టెండర్‌ల నిర్వహణలో తన చేయి తడపనిదే ఏపని కాదని అనుకుంటున్నట్లు సమాచారం. హోటల్ నిర్వహణకు టెండర్‌ను ఎందుకు వేయలేదనే ప్రశ్న అందరి మదిలో నెలకొని ఉంది. ఇప్పటికే ఇతగాడి నిర్వాహకంతో పవిత్ర పుణ్యక్షేత్రం పేరును అబాసుపాలు చేస్తున్నాడని పలువురు చర్చించుకుంటున్నారు. ఇతగాడు ఏ ప్రాంతంలో విధులు నిర్వర్తించినా కానీ వివాదాలు జరుగకుండా ఉండకపోదనే తెలుపుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను మచ్చిక చేసుకుంటూ తన పనులు సులువుగా చేపించుకోవడంలో ఘనుడు అని తెలుస్తోంది. ఇప్పటికే కింది స్థాయి సిబ్బందిలో ఒకరిని మచ్చిక చేసుకొని తన పదోన్నతి కోసం విశ్వప్రయత్నంగా పాకులాడుతున్నాడని సమాచారం. ఆలయంలో తోటి ఉద్యోగులను వస్తున్న 'వార్త' కథనాల పట్ల బిగ్గరగా మాట్లాడుతూ మీ చిట్టా కూడా విప్పేస్తా నాకేమైనా అయితే ఊరుకునేది లేదంటూ ఇండైరెక్ట్‌గా బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కానీ ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవం

నర్సంపేట, ఆగస్టు 7, (ప్రభాతవార్త)




ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో డా. సంధ్య సమన్వయకర్తగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ చేనేతకు పుట్టినిల్లు తెలంగాణ అని చేనేత కుటీర పరిశ్రమగా అభివృద్ధి చెందిందని, వాలామందికి ఉపాధి అవకాశం గా ఉపయోగపడ్డదని మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల ప్రాబల్యాన్ని కోల్పోయిందని గతంలో అగ్గిపెట్టెలో పట్టే ఆరు అడుగుల చీరను నేసిన చరిత్ర మన తెలంగాణ వాళ్లదని ఆ కళను ఇంకా ప్రోత్సహించవలసిన అవసరం ఎంతో ఉందని విద్యార్థులు చేనేత వస్త్రాలను ఉపయోగించి చేనేత పరిశ్రమను చేదుడు వాదోడుగా ఉండాలని తెలియజేశారు. అర్థ శాస్త్రం విభాగాధిపతి డా. సంధ్య మాట్లాడుతూ హ్యాండ్లూమ్ రంగం భారత దేశాన్ని ఆర్థికంగా స్వావలంబిగా మార్చే శక్తి కలిగిన రంగం. ఇది కేవలం ఉపాధి కాకుండా, మన సంస్కృతి, చారిత్రక వారసత్వానికి నిలయం. మన దేశపు జీవనకళ, చారిత్రిక పునాదులు హ్యాండ్లూమ్ ద్వారా వ్యక్తమవుతున్నాయి. గ్రామీణులకు ఉపాధిని కల్పించే రెండవ అతిపెద్ద రంగం ఇదని గుర్తు చేశారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడమే లక్ష్యంగా స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందనీ, ఆ కార్యక్రమాలకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్. కమలాకర్, శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డా. బి. సత్యనారాయణ, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. కే. సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకే రహీముద్దీన్, డా. ఎం. సోమయ్య, డా. ఎం. రాంబాబు, డా. బి. గాయత్రి, డా. రాజీరు, డా. భద్రు, ఆర్. రుద్రాణి, ఎస్. రజిత, డా. పూర్ణచందర్, వీరన్న, డా. గ్లోరీ, మాధవి, నిజాం, డా. లక్ష్మి, డా. ఆనందరావు, దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షునికి పరామర్శ

నల్లబెల్లి, ఆగస్టు 7, (ప్రభాతవార్త)



ముచింపుల్ల తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు సదర్ లాల్ బుధవారం నల్లబెల్లి క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హనుమకొండలోని చక్రవర్తి హాస్పిటల్లో అడ్మిట్ కాగా గురువారం ఆయనను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా. బానోతు సారంగపాణి పరామర్శించారు. ఆయనతో పాటు మాజీ ఉప సర్పంచ్ గుగులోతు రాజు నాయక్, గుగులోత్ రవీందర్, గ్రామ పార్టీ నాయకులు పరామర్శించారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలి

**-ఘనంగా టి.యు.టి.ఎఫ్. ఆవిర్భావ వేడుకలు**

నర్సంపేట, ఆగస్టు 7, (ప్రభాతవార్త)



టియుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం నర్సంపేట మండల కేంద్రంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.యు.టి.ఎఫ్. మండల శాఖ అధ్యక్షులు సందినేని వెంకటేశ్వర రావు టియుటిఎఫ్ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులు ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా పారదర్శకంగా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దార గణేష్ మాట్లాడుతూ నాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆగస్టు 7 2011లో ఏర్పడి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా పనిచేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎన్. ఇంద్రారెడ్డి, కోశాధికారి పి. కవిత ఉపాధ్యాయులు పత్తి నరసింహారెడ్డి, బోడ రమేష్, రేవూరి కృష్ణారెడ్డి, అంబటి సత్యనారాయణ రాజు, గుండె లక్ష్మయ్య, అనిరుధ్ యాదవ్ తదతరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

నర్సంపేట, ఆగస్టు 7, (ప్రభాతవార్త)



అఖిల భారత పద్మశాలి సంఘం నర్సంపేట పట్టణ కమిటీ అధ్యక్షులు గాజుల సాంబయ్య నేత అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ నేత ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం వైభవంగా నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు అధ్యక్షులు గాజుల సాంబయ్య నేత శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ నేత మాట్లాడుతూ మన అస్తిత్వానికి అసలైన గుర్తింపునిచ్చే చేనేత వస్త్రాలను దరిద్దాం. మన ప్రాచీన కళను, వృత్తిని పరిరక్షిస్తున్న నేతన్నలకు అండగా నిలుద్దాం అన్నారు. మరియు అఖిల భారత పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాంపెల్లి లింగమూర్తి నేత మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ఆదరించి, చేనేతలకు భరోసాగా నిలుద్దామని మన సంప్రదాయాన్ని, మన సంస్కృతిని కాపాడుదామని లింగమూర్తి నేత అన్నారు. ఈ కార్యక్రమంలో బాసని సుదర్శన్ నేత, బలభద్ర రవీందర్ నేత, పెండెం వెంకన్న,, ఆడెపు చంద్రశేఖర్ నేత, బంక పరమేష్ నేత, తుమ్మ ఏకాంబ్రం నేత, ఆడెపు రమేష్ నేత, గుల్లపెల్లి సుధాకర్ నేత,

## దళిత అధికారిపై వివక్షత చూపిన నల్లబెల్లి ఎంపీడీవో

**-కార్యాలయం సిబ్బంది తీరుపై నిరసన**

నల్లబెల్లి, ఆగస్టు 7, (ప్రభాతవార్త)



నల్లబెల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మారినా కూడా పదవి విరమణ పొందిన ఎంపీడీవో నరసింహ మూర్తి , పేరు, నోటీస్ బోర్డ్ మీద, కనిపించడం తీరును నిరసిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు అనంతరం. విద్యార్థి సంఘాల నాయకులు బట్టు సాంబయ్య, బొట్ల నరేష్, మార్త నాగరాజు, మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం పదవి విరమణ పొందిన, ఎంపీడీవో, నరసింహమూర్తి, పేరుతో నోటీస్ బోర్డు ఉండడం ఇది కాదా ఇన్చార్జి దళిత అధికారిపై వివక్షత ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు స్పందించి దళిత అధికారులపై వివక్షత చూపిన అధికారులపై చర్యలు చేపట్టాలని కోరారు.

## గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

నల్లబెల్లి, ఆగస్టు 7, (ప్రభాతవార్త)

గ్రామపంచాయతీ లో నెలకొన్న సమస్యలు,ముచ్చింపుల గ్రామ పంచాయతీ ఆవరణంలో ప్రక్కన ఉన్న మత్తడి కాల్వలో ఉన్న ముండ్ల చెట్లను తొలగించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంపిడివోకి వినతి పత్రం అందజేశారు. అనంతరం బట్టు సాంబయ్య , బొట్ల నరేష్, మార్త నాగరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ పనులు లోపించడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. వర్షాకాలం పారిశుద్ధ పనులు లోపించడం వలన ప్రజలకు విష జ్వరాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా ముచింపుల, గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రక్కన ఉన్న మత్తడి కాల్వ లో ముండ్ల పొదలు, చెత్తాచెదారం , వ్యర్థ పదార్థాలు, ఉండడం వలన, విషపురుగులు, పాములు, తేలు, ప్రక్కన ఉన్న ఎస్సి కాలనీలోకి రావడం జరుగుతుందని ఎంపీడీవో గారికి వివరించారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.



## విద్యార్థులను క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలి

చెన్నారావుపేట, ఆగస్టు 7, (ప్రభాతవార్త)



పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెరిగేలా వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో బైరి సరళ అన్నారు. మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం చెన్నారావుపేట, నెక్కొండ మండలాల ఎస్‌జీఎఫ్ఐ జోనల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు చదువులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు ఎన్నో అవకాశాలతో పాటు శారీరక, మానసిక ఉత్సాహం ఉంటుందన్నారు. ఇందుకు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడా రంగాన్ని బలోపేతం చేసేలా చూడాలన్నారు.

**-జోనల్ సెక్రటరిగా ఉప్పరపల్లి వ్యాయామ ఉపాధ్యాయులు....**

కాగా రెండు మండలాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ సెక్రటరిగా మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న ఎన్నికయ్యారు. కాగా నూతనంగా ఎన్నికైన సెక్రటరిని తోటి ఉపాధ్యాయులు అభినందించి సన్మానించారు. కాగా త్వరలో జరిగే జోనల్ స్థాయి క్రీడా పోటీలు విజయవంతం అయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, బిక్షపతి, సతీష్, నర్సింహ, సుజాత, కమలమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం

చెన్నారావుపేట, ఆగస్టు 7, (ప్రభాతవార్త)



ఈ నెల 11న చేపట్టే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారులు అన్నారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి టాస్క్‌ఫోర్సు బృందం సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న ప్రోగ్రామ్ బాధ్యులు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 3 నుండి 19 సంవత్సరాలు వయసు కలిగిన వారందరికి ఆల్‌బెండజోల్ మాత్రలు వేయాల్సి ఉంటుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో అందరు పాల్గొని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి ఆటంకం లేకుండా కార్యక్రమం నిర్వహించాలన్నారు. తహసీల్దార్ మహ్మద్ అబీద్‌అలీ, ఎంపిడివో శ్రీవాణి, ఎంఈవో సరళ, వైద్యుడు, వినోద్‌కుమార్, సీహెచ్‌వో భద్రయ్యతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# 'వార్త' కథనానికి స్పందన

**-క్షేత్రస్థాయిలో పర్యటించిన**
**అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్**
**-రేగులగూడెంలో త్రాగునీటి**
**సమస్యకు పరిష్కారం**

*కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*

ఖాళీ బిందెలతో మహిళల నిరసన అనే కథనానికి గురువారం అధికారులు స్పందించారు. కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయితీలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్



ఎల్.విజయలక్ష్మీలు మండల అధికారులతో కలిసి పర్యటించారు. గ్రామస్థుల కోరిక మేరకు 20,000ల లీటర్ల పరిమాణం ఉన్న వాటర్ ట్యాంక్‌ను ప్రతి రోజు 3వ సారి ఫిల్లింగ్ చేసి త్రాగునీటి సరఫరా చేయవలెనని ఆదేశించారు. ప్రస్తుతం రేగులగూడెం హబిటేషన్‌లో 146కుటుంబాలు ఉండగా, 20,000లీటర్ల వాటర్ ట్యాంక్‌కు 2సార్లు ఫిల్లింగ్ చేసి వాటర్ సప్లై చేయుట జరుగుతుందన్నారు. అదేవిధంగా బోర్ ద్వారా కూడా సప్లై జరుగుతుందన్నారు. కాగా బోర్ వాటర్ గత 15రోజుల క్రితం మురికిగా రావడం వల్ల బోర్‌లో ఉన్న 20పైపుల నుండి 4పైపులు తగ్గించి 16పైపులు దింపి వాటర్ సప్లై చేయుట జరుగుతుందన్నారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న నీరు బాగానే ఉందని, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ద్వారా వాటర్ టెస్టింగ్ చేపించగా వాటర్ కలుషితం కాలేదని, సరైనదని రిపోర్ట్ వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో యంపిడిఓ అడ్డూరి బాబు, ఎంపిఓ పిల్లి వీరస్వామి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రాజశేఖర్, గ్రిడ్ ఏఈ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి క్రిష్ణవేణి, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## పాలిటెక్నిక్‌లో తక్షణ ప్రవేశాలకు దరఖాస్తులు

**-పాలిటెక్నిక్ కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కుమార్**

*కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*




కాటారం మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళశాలలో మెకానికల్ ఇంజనీరింగ్, ఇసిఇ విభాగాల్లో మిగిలిన సీట్లకు పది ఉత్తీర్ణులై పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష-2025 వ్రాసి సీటురాని అభ్యర్థులు తక్షణ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కుమార్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి అవకాశాన్ని పదవ తరగతి పాసైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళశాల కార్యాలయంలో ఆగష్టు10 లోగా సంప్రదించాలని పేర్కొన్నారు.

## వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**-చిదినెపల్లిలో విద్యుత్ శాఖ పల్లెబాట**

*కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*



కాటారం మండలంలో విద్యుత్తు ప్రమాదాలను అరికట్టేందుకు తీసుకునే చర్యల్లో భాగంగా గురువారం మండలంలోని చిదినేపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని విద్యుత్ శాఖ కాటారం ఇంచార్జ్ ఏఈ బానోత్ ఉపేందర్ తెలిపారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల పలు సూచనలు చేసి అవగాహన కల్పించారు. కాటారం ఏడిఈ డి.నాగరాజు, ఇంచార్జ్ ఏఈ బానోత్ ఉపేందర్, లైన్‌మెన్ వడ్డెపల్లి చంద్రమౌళి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**-ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సుమన్**
**-గంగారం మోడల్ పాఠశాలలో వైద్య శిబిరం**

*కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సుమన్ అన్నారు. గురువారం కాటారం మండలంలోని గంగారం మోడల్ పాఠశాలలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పర్సనల్ హైజీన్, హ్యాండ్ వాషింగ్ గురించి అవగాహన కల్పించారు. వంటశాలను, శానిటేషన్‌ను పరిశీలించారు. వండిన పాత్రలపై ఎప్పుడూ మూతలు పెట్టాలన్నారు. పిల్లలకు ఎల్లప్పుడూ స్వచ్ఛమైన నీటిని తాగివ్వాలని, నీటి పాత్రలలో ఎల్లప్పుడూ మూతలు ఉంచాలని సూచించారు. ఆహారాన్ని వండేప్పుడు ముందు జాగ్రత్తగా ఆహారపు దినుసులను ప్రత్యేకంగా పరిశీలించిన తువాతనే వండాలని అన్నారు. వైద్య శిబిరంలో గంగారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సుమన్, మహిళా హెల్త్ అసిస్టెంట్ మనోరమ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమూల్యమైన వరం

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**

*కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*



తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమూల్యమైన వరమని అన్నారు. మొదటి ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం అని అన్నారు. తల్లిపాలు బిడ్డను విరోచనాలు, నిమోనియా వంటి వ్యాధుల నుండి రక్షిస్తాయని సూచించారు. తల్లిపాలు బిడ్డకు భవిష్యత్తులో రక్తపోటు, మధుమేహం, ఉబకాయం వంటి జబ్బులు రాకుండా నిరోధిస్తాయని అన్నారు. తల్లిపాలు బిడ్డ మేధాశక్తిని మెరుగుపరచడానికి తోడ్పడతాయన్నారు. బిడ్డకు క్రమంగా తల్లి చనుబాలు అందించడం ద్వారా తల్లికి రొమ్ము, గర్భాశయ, అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందన్నారు. అదనపు బరువుతో తగ్గించుకోవడంలో తల్లికి సహాయపడుతుందన్నారు. తల్లి బిడ్డల మధ్య ప్రేమ అప్యాయత పెరుగుతాయన్నారు. అవగాహన సమావేశంలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పద్మ, లత, స్వరూప, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రజలు పాల్గొన్నారు.

## మధురమ్మ ట్రస్ట్ సేవల పట్ల అభినందనల వెల్లువ

**-10లో మొదటి స్థానం సాధించిన**
**వారికి మెమొంటో, డిక్షనరీ అందజేత**

*కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*

గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో జడ్పిహెచ్ఎస్ కాటారం పాఠశాలలో కాటారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలల వారీగా గత సంవత్సరం 10వ తరగతిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ట్రస్టు ఆధ్వర్యంలో మెమొంటో, డిక్షనరీని అందించి సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి శ్రీదేవి మాట్లాడుతూ..ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య మాట్లాడుతూ..ట్రస్ట్ సేవలు కాటారం మండలంలో ఎల్లవేళల అందించి విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో గంగిశెట్టి మధురమ్మ కుమారుడు జగదీశ్వర్, వారి మిత్రులు సురేష్ బాబు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు గండు రాజబాబు, శ్రీనివాస్ , పవన్, ప్రతాప్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ గద్దల సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత

*కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*



దుద్దిల్ల అభిమాని బీరెల్లి రజిని కుమార్ జన్మదినం సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, నోట్ బుక్, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. కాటారం మండలం చిదినపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, నేతకాని విద్యార్థి విభాగం హైదరాబాద్ ఇంచార్జ్ బీరెల్లి రజిని కుమార్ జన్మదినం సందర్భంగా చిద్నేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దంతలపల్లి ప్రైమరీ పాఠశాల, దంతాలపల్లి అంగన్వాడి, చిద్నేపల్లి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, నోటు పుస్తకాలు, అంగన్వాడి కేంద్రంలో పలకలను అందజేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు బీరెల్లి రజని కుమార్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చిద్నేపల్లి తాజా మాజీ ఎంపిటిసి మహేష్ రవీందర్ రావు, మాజీ సర్పంచ్ గొడిసెల రాజిరెడ్డి, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంగడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జూకంటి రమేష్, సీనియర్ నాయకులు జాడి శ్రీధర్ పటేల్, ఎలా లింగయ్య నేత, బోనాల రమేష్, మిట్టపల్లి రామకృష్ణ, హరిబాబు, మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు కాయిరి పోచమల్లు, బాణాల మల్లేష్, మాచిడి సాగర్ గౌడ్, యూత్ నాయకులు కాయిరి రాజశేఖర్ నేత, అశోక్ టిల్లు, బౌతు కిషన్, రవిశంకర్, కరుణాకర్, మహేందర్, గ్రామ పెద్దలు యువకులు, ఉపాధ్యాయులు సత్యం, భాగ్యలక్ష్మి కృ. కావేరీ, సౌజన్య, అంగన్వాడీ టీచర్ కళ్యాణి, దుర్గమ్మ పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో గంగారం మోడల్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంధం సాంబరాజు మాట్లాడుతూ..స్త్రీలపై సోదరి భావంతో ఉండాలని, కుల, మత బేధాలు లేకుండా అందరు సోదర సోదరీ భావజాలముతో ఉండాలని అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడ చూసినా యుద్ధాలు, స్త్రీలపై అఘాయిత్యాలు చూస్తున్నామని అన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సంఘటనలు కేవలం అందరిలో సోదరిమని అనే భావన లేకపోవడం వలనే స్త్రీలపై అత్యాచారాలు, మానభంగాలు అవుతున్నాయని ,భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను విదేశీయులు పాటిస్తున్నారని మనం కూడా మన సంస్కృతి మరువరాదు ఇలాంటి వాటికి భారతదేశంలో చోటు చేసుకోకుండా ఉండాలంటే మన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ మంచిమార్గంలో, సోదర సోదరి మనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వరుణ్, శ్రీకాంత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మార్కెట్ చైర్మన్ పరామర్శ

చెన్నారావుపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనిలో బాధిత కుటుంబాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పరామర్శించారు. యూత్ కాంగ్రెస్ నాయకుడు పుటికెల నర్సయ్య అలాగే పాపయ్యపేటలో చిలుకమ్మ, భూక్య లచ్చులు మరణించగా మార్కెట్ చైర్మన్ అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తరుపున ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్ మంచాల సదయ్య, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, జినుకల కనకమల్లు, కంచె ప్రభాకర్, రూపిక శ్రావణ్‌కుమార్, బండి హరీష్, బొంత శ్రీనివాస్, వీరస్వామి, కుండె కుమారస్వామి, బాషబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్ర పరిశ్రమలను ప్రోత్సహించాలి

దుగ్గొండి, ఆగస్టు 7, ప్రభాతవార్త



చేనేత వస్త్ర పరిశ్రమలను ప్రోత్సహిస్తే ఉపాధి కలుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం చేనేత వస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు చేనేత వస్త్ర ఉపయోగాలపై వివరించారు. పరిశ్రమల వల్ల కలిగే ఉపాధి అవకాశాలను తెలియజేయడం జరిగిందన్నారు. ఈ వస్త్రాలను ధరించినటువంటి వారికి శారీరక పరమైన సౌకర్యాలను తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, దేవిలాల్, ఎస్‌కె అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండి, నల్లబెల్లి మండలాల సెక్రటరిగా రవీందర్

దుగ్గొండి, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఎజిఎఫ్ఐ రెండు మండలాల సెక్రటరీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలమేడిపల్లి ఫిజికల్ డైరెక్టర్ రవీందర్ ఎంపికయ్యారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69వ ఎస్ జి ఎఫ్ ఐ దుగ్గొండి నల్లబెల్లి మండలాల సెక్రటరీ ఎన్నుకునేందుకు గాను సమావేశాన్ని ఏర్పాటు చేసుకోగా ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు హాజరు కాగా అధ్యక్షత స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి వ్యవహరించారు. జిల్లా ఎజిఎఫ్ఐ సెక్రటరీ సారంగపాణి ప్రస్తుత ఎజిఎఫ్ఐ రెండు మండలాల సెక్రటరీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలమేడిపల్లి ఫిజికల్ డైరెక్టర్ రవీందర్ 2025 26 విద్యా సంవత్సరానికి ఎంపిక కాగా అతని అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు దేవిలాల్, శంకర్ , ఐలయ్య లింగమూర్తి ,వెంకన్న, రామ్ దాస్ నాగరాజు దేవేందర్ హాజరయ్యారు.



## అమరవీరుల త్యాగాలను మరువలేము

దుగ్గొండి, ఆగస్టు 7, ప్రభాతవార్త



అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మరిచిపోమని ఎంసిపిఐయు డివిజన్ కార్యాదర్శి మహ్మద్ రాజసాహెబ్ అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో గురువారం గటి వీరస్వామి, 34వ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిషలు కృషి చేశారన్నారు. భూస్వాముల పెత్తందారుల కోసం పోరాటాలు చేశారన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుంబ బాబురావు, పేరబోయిన చేరాలు, గటికె కోటేశ్వర్, చందర్‌రావు, గీసపాక కొమురయ్య, సుధాకర్, భాస్కర్, బాబురావు, మధు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, ఆగస్టు 7, ప్రభాతవార్త



మండలంలోని గిర్నిబావికి చెందిన కూస రాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం మృతుడి కుటుంబాన్ని 1999-2000 పదో తరగతి స్నేహితులు పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో ముత్యాల స్వామి, బొగ్గుల దేవేందర్, రవీందర్, స్వామి, మమత, రజిత, స్వప్న, రజిని, నర్మద, అంచూరి శరత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

దుగ్గొండి, ఆగస్టు 7, ప్రభాతవార్త




మండలంలోని గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో గురువారం 120మంది విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పృథ్విరాజ్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ వర్షాకాలంలో వేడి ఆహారం తీసుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు, బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డా.వనమాల, ప్రిన్సిపాల్ ఒడెల మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ సతీష్, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఎల్టి స్వప్న, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ దినోత్సవంపై సమావేశం

దుగ్గొండి, ఆగస్టు 7, ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నులిపురుగుల దినోత్సవంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో డా.లెక్కల అరుంధతి మట్లాడుతూ ఈ నెల 11న నులిపురుగుల దినోత్సవం సందర్భంగా డీవార్మింగ్ డే కార్యక్రమం ఉంటుందన్నారు. చిన్నపిల్లలకు నట్టల మందు పంపిణి కార్యక్రమం జరుగుతుందన్నారు. డాక్టర్లు కిరణ్‌రాజ్, విజయ్, హెచ్ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సింహ గర్జనను విజయవంతం చేయాలి

### -ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ

కాటారం, ఆగస్టు 7, ప్రభాతవార్త



వికలాంగుల సింహగర్జనలను విజయవంతం చేయాలని గురువారం కాటారం మండలంలోని గంగారం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ దుమ్ము వెంకటేశ్వర(చిన్నా) మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పాలన పూర్తయిన నేటికీ వృద్ధులకు, వితంతులకు, గీత కార్మికులకు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు పెంచుతానన్న పింఛన్లు పెంచకుండా పింఛన్ దారుల పట్ల ప్రదర్శిస్తున్న వివక్షను వెంటనే విడనాడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా చేయూత పెన్షన్లను అన్నింటినీ పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వికలాంగులకు రూ.6.000/-, తీవ్రవైకల్యం కలిగిన వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిరిగానే 15,000రూపాయల పింఛన్లు ఇవ్వాలని దాదాపు వికలాంగులకు సంబంధించి ప్రధానమైన 25 డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనే అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13 న హైదరాబాద్ కేంద్రంగా జరిగే వికలాంగుల చేయూత పెన్షన్దారుల మహా గర్జన సదస్సు ను మండలంలో ఉన్న వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వికలాంగుల భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం శంకరన్న, గంగారం గ్రామ కమిటీ వికలాంగుల అధ్యక్షులు మంతెన రాజశేఖర్, సత్యం, లావణ్య, సతీష్, కొలువురు సంతోష్, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఓబిసీ నాయకులు

కాటారం, ఆగస్టు 7, ప్రభాతవార్త



బీసీ రిజర్వేషన్ 42% ఇవ్వాలని కోరుతూ గురువారం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు వినతి పత్రం ఇస్తున్న సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన వారిలో ఓబీసీ నాయకులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు గౌడ్, కొట్టె శ్రీశైలం, కొట్టె ప్రభాకర్, అంగజాల అశోక్ కుమార్, బడితెల రాజయ్య, జంగిడి శ్రీనివాస్ ఉన్నారు.

## నిషేధిత గుడుంబా పట్టివేత

### -15లీటర్ల గుడుంబా సీజ్..కేసు నమోదు

### -తహశీల్దార్ ఎదుట బైండోవర్

మల్హర్‌రావు, ఆగస్టు 7, ప్రభాతవార్త



మండలంలోని గాదం పల్లి గ్రామంలో గురువారం కొయ్యూరు పోలీసులు నిర్వహించిన తనిఖీలలో నిషేధిత గుడుంబా తయారు చేస్తూ అమ్ముతున్న అజ్మీర లక్ష్మి అనే మహిళా వద్ద నుండి 15లీటర్ల గుడుంబాని పట్టుకొని సీజ్ చేసి ఆమెపై కేసు నమోదు నమోదు చేసినట్లు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు. పట్టుకున్న సదరు మహిళను తహసిల్దార్ రవికుమార్ ఎదుట లక్ష రూపాయలకు బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మండలంలో ఎవరైనా నిషేధిత గుడుంబా తయారుచేసిన, అమ్మిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై వడ్లకొండ నరేష్ హెచ్చరించారు.

# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

ములుగు సిడిపిఓ శిరీష

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ములుగు ప్రాజెక్ట్ సిడిపిఓ కే శిరీష అన్నారు. గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ములుగు పరిధిలోని వెంకటాపూర్ సెక్టార్ లోని అందుగులమీది సెంటర్ మరియు నర్సింగాపూర్ సెంటర్ లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. గర్భవతిగా ఉన్నప్పటి నుంచే పోషకాహారం తీసుకోవాలని, కనీసం నాలుగు సార్లు గర్భస్థ పరీక్షలు చేయించుకోవాలని, నిర్దేశిత ఐరన్, క్యాల్షియం మాత్రలు తీసుకోవాలని, ప్రతి నెల బరువు పర్యవేక్షించుకోవాలని, తగినంత విశ్రాంతి తీసుకోవాలని, గర్భం ధరించినప్పటి నుండి తీసుకున్న పౌష్టికాహారం ను బట్టి గర్భంలో ఉన్న బిడ్డ సంపూర్ణంగా పెరగడం జరుగు తుందని, అదేవిధంగా బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, శిశువుకు వెచ్చదనం అందించాలని, మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని సూచించారు. ఆరు నెలలు నిండిన వెంటనే అదనపు ఆహారం మొదలుపెట్టాలని, అందులో భాగంగా బాలామృతంను పిల్లలకి అందించాలని, పరిశుభ్రతను పాటించాలని, మాటలు, ఆటలు, పాటలు, బొమ్మలు, కథల ద్వారా మెదడుకు ఉద్దీపన కలిగించాలని, సమయాను సారంగా పిల్లలకు టీకాలు వేయించాలని, వయసు పెరిగే కొద్దీ ఆహారం మోతాదును పెంచాలని, తల్లిపాలు ఇవ్వడాన్ని



రెండేళ్లు నిండే వరకు కొన సాగించాలని, బిడ్డ ఆహారంలో ధాన్యాలు, పప్పులు, కూర గాయలు, ఆకుకూరలు, పండ్లు, పాలు, పాల ఉత్పత్తులు, గుడ్లు, మాంసా హారం ఉండేటట్లు చూసుకోవాలని, బిడ్డ గర్భం నుంచి మొదలుకొని పిల్లలు ఆరు సంవత్సరాలు నిండే వరకు ఈ అన్ని కార్యక్రమాలను అంగన్వాడి సెంటర్ ద్వారా అందించడం జరుగుతుంది కాబట్టి ఈ సేవలను గర్భిణీలు, బాలింతలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనంత లక్ష్మి, స్కూల్ హెచ్ఎం ఎండి సర్వర్, డా.నవీన్, ఏఎన్ఎమ్ వరలక్ష్మి, వజ్రా, శోభారాణి, ఆశలు రాజ్యలక్ష్మి, కవిత, అంగన్వాడి టీచర్స్ సరోజన, సవిత, మంజుల, రజిత, ఆయా భవాని, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



వర్షాకాలంలో వచ్చే కీటక జీనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాలు జిల్లాలో అమలుతీరును పరిశీలించడానికి జాయింట్ డైరెక్టర్ కీటక జనిత నియంత్రణ అధికారి డాక్టర్ అమర్ సింగ్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సమయపాలన పాటించాలని తెలిపారు. హాస్పటలో ఉన్న అన్ని వార్డులను



పరిశీలించి, వైద్య సేవలు పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవల తీరుని అడిగి తెలుసుకున్నారు.బ్లడ్ బ్యాంకులో అన్ని గ్రూపుల రక్త నిల్వలను నిల్వ ఉంచుకోవాలని,డ్రగ్ స్టోర్ లో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకుని మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్ లాంటి వర్షాకాల వ్యాధులకు ఇచ్చే చికిత్స మందులను సమకూర్చు కోవాలని, జ్వరం ఉన్న ప్రతి రోగికి మలేరియా,డెంగ్యూ, ఆర్డిటి పరీక్షలు తప్పనిసరిగా చేయాలని,టీ హబ్బులో అన్ని రకాల రక్త పరీక్షలను చేసి వాటి రిపోర్టులను సరి అయిన టైంలో అన్ని హాస్పిటలకు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, గవర్న మెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ చంద్రశేఖర్,హాస్పిటల్ అడిషనల్ డెరైక్టర్ గఫర్,టీ హబ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## నేడు రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం

ప్రారంభించనున్న రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఆగస్టు 07, ప్రభాతవార్త,** హన్మకొండ టౌన్ :రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఇండ్ల పంపిణీకి ఏర్పాట్లు జరిగాయి. బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్ల వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు.హనుమకొండ బాలసముద్రం లోని రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.గురువారం హనుమకొండ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం



పంపిణీ చేయనున్నామని, ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ ల వారీగా తాగునీరు, విద్యుత్తు, శానిటేషన్ సమస్యలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన బొలెరో.. వ్యక్తి మృతి

*ఆగస్టు 07, ప్రభాతవార్త, వర్ధన్నపేట:*

వర్ధన్నపేట పట్టణంలోని పిరంగిగడ్డ ప్రాంతంలో గురువారం తీవ్ర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సాగరం గ్రామానికి చెందిన కారక మోహన్ రావు ప్రయాణిస్తున్న బైక్‌ను ఓ బొలెరో వాహనం వేగంగా ఢీకొట్టడంతో, ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. మోహన్ రావుతో పాటు బైక్‌పై ప్రయాణిస్తున్న ఆయన భార్య పద్మకు గాయాలయ్యాయి. ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.






## కుంగిన మల్లంపల్లి వంతెన...

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

అంతర్రాష్ట్ర సరిహద్దులకు పెద్దదిక్కుగా ఉన్న 163వ జాతీయ రహదారి పై ఉన్న వంతెన కుంగింది.ములుగు జిల్లాలోని మల్లంపల్లి గ్రామ సమీపంలో వంతెన కుంగిపోవడంతో వాహన రాకపోకలు తీవ్ర అంతరాయం కలుగుతుంది.ములుగు నుండి వరంగల్ వెళ్లే వాహనాలు వయా అబ్బాపూర్, రేగొండ,పరకాల, గూడెపాడు దారిగుండా ప్రయాణం చేయాలి.అదేవిధంగా హనుమకొండ నుండి ములుగు వచ్చే వాహనాలు గుడేపాడ్, రేగొండ, అబ్బాపూర్, ములుగు మీదుగా వాహనాలు దారి మళ్లింపు చేశారు.

## బారసాల కార్యక్రమంలో పాల్గొన్న టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 7*

రాయపర్తి మండల కేంద్రానికి చెందిన రాయపర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోతి కళ్యాణ్ గారి కుమారుడి 21వ రోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు, శ్రీ రాజరామ్మోహన్ రెడ్డి గారు ప్రత్యేక అతిథులుగా హాజరై, చిన్నారి చిరంజీవిని ఆశీర్వదించి, కొత్తగా తల్లిదండ్రులైన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు..ఈ వేడుకలో మండల నాయకులు, పట్టణ నాయకులు, పలువురు స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి

ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్.



**శాయంపేట,ఆగస్ట్ 7,(ప్రభాతవార్త)** విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు.మండల కేంద్రంలోని బీసీ(బాలుర),కేజీబీవీ,సోషల్ వెల్ఫేర్ (బాలికల) హాస్టళ్లను ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మంద నరేష్ సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని పేర్కొన్నారు. ఇటీవల కొన్ని హాస్టల్లో నాసిరకం కూరగాయల భోజనం పెట్టడంతో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని, దీంతో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందారని వెల్లడించారు. మరుగుదొడ్లు,స్నానాలకు గదులు సరిపడలేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా స్థానిక ఏమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఫోన్ చేసి విద్యార్థులకు సమస్యలు ఉన్నాయని తెలియజేయడంతో సానుకూలంగా స్పందించారని తాను కూడా హాస్టలను సందిరి సందర్శించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ఏభిఎస్ఎఫ్ నాయకులు ఉదయ్,వంశీ,తిరుపతి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల మహా పాదయాత్రను జయప్రదం చేయాలి

**శాయంపేట, ఆగస్ట్ 7, (ప్రభాతవార్త)** ఈనెల 11న హన్మకొండలో జరిగే ఉద్యమకారుల మహా పాదయాత్ర ను జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పొడిశెట్టి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు 25వేల పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చి, కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక ఎన్నికల హామీలను విస్మరించిందని, ఈ నేపథ్యంలో ఈనెల 11న జరిగే మహా పాదయాత్రను ఉద్యమకారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# నార్కోటిక్ స్నైపర్ డాగ్ తో ముమ్మరగా పోలీసుల తనిఖీలు

ప్రతి రోజూ విస్తృతంగా తనిఖీలు చేపడుతాం
యువత మత్తుకు బానిస కావద్దు
డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యం.
పసర ఎస్.ఐ. అచ్చు. కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, పసర సీ.ఐ.పి. దయాకర్ సూచనల మేరకు, ములుగు జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం పోలీసుల లక్ష్యంగా గురువారం మండల కేంద్రంలో, ఎస్. ఐ. కమలాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ తో బస్టాండు , చౌరస్తా, కిరాణం షాప్, పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ. ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి, డ్రగ్స్ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు. పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉపయోగించడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ ముఖ్య ఉద్దేశమని . డ్రగ్స్ ను నిర్మూలించడం లక్యంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంత యువత ముత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పసర ఎస్. ఐ. కమలాకర్ అన్నారు.

# ఏటూరునాగారం వార్త

## చంద్రు తండాలో ఘనంగా తీజ్ వేడుకలు

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



కర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న, చంద్రు తండా గ్రామంలో, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆడపడుచుల సన్నిధిలో తీజ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.పెద్ద ఎత్తునమహిళలు,యువతులు, యువకులు, అందరూ కలిసి గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నిర్వహించారు.తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు లంబాడ గిరిజనుల తమ ఆరాధ్య దైవమైన మేరమ్మ తల్లికి, సేవలాల్ మహారాజ్ కి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు సాంప్రదాయ నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ. తీజ్ అనగా గోధుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను యువతులు వారి మనసులోని కోరికలు కోరుకోవడం, కోరికలు నేరవేరుతాయని,పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరిగింది. ఇక ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# మేడారంలో ఈ ఓ భవన నిర్మాణంపై నిరక్ష్య మెందుకో,,?

ఉన్న పాత భవనాన్ని కూల్చిన అధికారులు,,
హన్మకొండలో ఆఫీసు అక్కడె అధికారులు,ఉండటం,ఇతర శాఖలకు భవనాల నిర్మా ణం ,ఈ ఓకు ఆఫీసు లేదు,ప్రభుత్వ నిర్లక్షమా?
ఎండొమెంట్ అధికారుల వైఫల్యమా!
పట్టింపులేనట్లుగ ఈ ఓ వ్యవ హారం,,



**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 07** మేడారంలోఈ ఓఆఫీసెక్కడ ? అని అధికారులను ప్రశ్నిస్తు న్నారు ములుగుజిల్లాలో అతిపెద్ద జరిగే ప్రదేశంలో ఈ ఓ ఆఫీసు లేకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారుమేడారంలో దేవాదాయ అధికారులు ఉండెందుకు కార్యాలయం లేకుండా చేశారు. ప్రతీరోజు వేలాదిగా భక్తులు వస్తున్నారు. భక్తులు రద్దీగా ఉన్నచో నియంత్రణ చేసెందుకు, ఎవరైన ఇంపార్టెంటు అధికారులు, ప్రముఖులు, రాజకీయ నాయకులు,,పోలీసు అదికారులు, పత్రికలనిర్వహకులు దేవతల దర్శనానికి వస్తె దర్శనం చేయించుటకు దేవాదాయ అదికారులే ఉండటం లేదు. సిబ్బంది ఎవరో ఒకరు ఉంటున్నారు. దైవదర్శనంకు వచ్చిన భక్తులు మొక్కుబడులు చెల్లిస్తున్నారు .గద్దెల వద్ద పర్యవేక్షన ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ ఓ ఆఫీసు ఉంటె అధికారులు అందులో సేద తీర్చుకునేది,. .భవనాన్ని కూల్చడం నిర్మించక పోవడం,,జాతరపై పగా,దేవాదాయ శాఖ ఇగోనా అనె సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గద్దెలవెనుకవైపున ఓ చిన్నపాటి భవనం పాతది ఉండేది. దీనినే ఆఫీసుగా వినియోగిస్తున్నారు. 2025 లో మినిజాతర అనంతరం ఆ చిన్నపాటి భవనాన్నికూడ లేకుండా కూలగొట్టారు. ఇప్పుడు ఏమి లేకుండా పోయింది, సిబ్బంది వస్తె విదులు నిర్వహిస్తు, భక్తులను పర్యవేక్షన చేసెందుకు భవనం లేకుండా పోయింది. దేవాదా య ఉన్నతాదికారులకు కూడ పట్టింపు లేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి. భవనం కేటాయించక పోవడం విమర్శలకు దారితీస్తుంది. ..మంచనె పర్యవేక్షన భవన మా,,?!!!!!!!!!! గద్దెలపై భక్తుల మొక్కు బడులు ఏవిదంగా సాగుతున్నాయి. అనేధి చూసెందుకు వినియెగించె మీడియ పాయింటునె పర్యవేక్షనగా చేశారు. మినిజాతర ముగిసి ఎన్నినెలలు గడుస్తుందొ అందరికి తెల్సిన విషయంగా మిగిలింది. ఆ మంచే పెద్దదిక్కైంది. అంటున్నారు. అన్నిశాఖలకు భవనాలు ఉన్నాయి. కాని అసలు దేవాదాయ ఈ ఓ కె ఆఫీసు లేకుండా పోవడం ఎంతో విడ్డురంగా నెలకుంది. దేవాదాయ శాఖ సిబ్బంది కూడ ఇబ్బందులు పడవలసి వస్తుంది. హన్మకొండలో మేడారం ఆఫీసు నిర్వహించడం ఎంతొకాలంగా ఉంటుంది. ఈవిషయం జగమెరిగిన సత్యమె అయింది. ఇప్పటివరకు కూడ మేడారంలో ఆఫీసు పెట్టక పోవడం ఎంతనిర్లక్షమె తెలుస్తుంది. ప్రభుత్వ నిర్లక్షమా? ఎండొమెంట్ ఉన్నతాదికారులు పట్టించుకోక పోవడమా? అనేది ప్రశ్నార్ధకంగా మారింది.

## గుడుంబా పట్టివేత

నిందితుల అరెస్టు కేసు నమోదు

*ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగస్టు 7:*



మండల కేంద్రంలో గుడుంబా సరఫరా చేసే ముగ్గురు వ్యక్తులను స్థానిక పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు ఎస్సై రాజ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయంతన సిబ్బంది తో బస్టాండ్ వద్ద పెట్రోలింగ్ నిర్వ హిస్తుండగా ముగ్గురు వ్యక్తులు చేతిలో బ్యాగుతో అను మానాస్పదంగా కనిపించగా అట్టి వ్యక్తులను పట్టుకొని విచారించి తనిఖీ చేయగా వారి వద్ద 55 లీటర్ల గుడుంబా దొరకగా అట్టి మొత్తాన్ని స్వాధీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు పట్టుబడిన వారిలో 1) జరుపుల శ్రీకాంత్, తండ్రి రాజు,వయస్సు:26, కులం లంబాడ, వృత్తి: కూలి, గ్రామం: రాంనగర్, మండలం గోవిందరావుపేట్ 2) బానోతు చందు సారయ్య వయసు కులం లంబాడ వృత్తిపూడి గ్రామం: రాంనగర్ తండ3)గుగులోతు మమత, ర్రరాజు,వయసు:22, కులం:లంబాడ అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు రచిత్ర,నరేష్ ,ఏఎస్ఐ సుబ్బారావు, హెడ్ కానిస్టేబుల్ బాబాజీ మరియు కానిస్టేబుల్స్ ధ్రువ, నాగలక్ష్మి పాల్గొన్నారు.



# అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ చెత్త సేకరణ

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 7:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏటూరునాగారం దక్షిణ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారంఏటూరునాగారం అటవీశాఖ కార్యాలయం నుండి చిన్నబోయినపల్లి వరకు జాతీయ రహదారి 163 రోడ్డుకి ఇరువైపులా అభయారణ్యంలో పడవేసినటువంటి నిరుపయోగమైన ప్లాస్టిక్ చెత్తను సేకరించేకార్యక్రమం చేపట్టి ప్లాస్టిక్ వస్తువులను సేకరించారు ఈ సందర్భంగా రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ వాహనదారులు అభయారణ్యంలో ఏ లాంటి ప్లాస్టిక్ వస్తువులను చెత్తను పడవేయొద్దని ప్లాస్టిక్ వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో డి వై ఆర్ ఓ నారాయణ,సెక్షన్ ఆఫీసర్ బాలాజీ ,మరియు బీట్ ఆఫీసర్స్, ప్లాస్టిక్ ఏరివేత సిబ్బంది, చెకపోస్ట్ వాచెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పెనకసమ్మయ్య కుటుంబానికి కాంగ్రెస్ అండగ ఉంటుంది

పేదల అభివృద్ధికి కాంగ్రేసు లక్ష్యంగ పనులు,
అధైర్యపడొద్దని పేదలపెన్నిదిగ నిలుస్తాం
మార్కెట్ కమిటి చైర్మెన్ రేగకళ్యాణి,,

**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 07** పెనకసమ్మయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని కాంగ్రేసు అండగా ఉంటుంది.మర్కెట్ కమిటి చైర్మెన్ రేగకళ్యాణి అన్నారు మండలంలోని లింగాల గ్రామాన్ని సందర్శించారు పెనకసమ్మయ్య కుటుంబాన్నిసందర్శించి పరమార్శించారు.రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతొ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి గురువారం రోజున తాడ్వాయి మండలం , లింగాల గ్రామానికి చెందిన పెనక సమ్మయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి దశ దిన కర్మకు హాజరై , ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించి, అతని కుటుంబాన్ని పరామర్శించి , ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు పెదలను ఆదుకోవడమె లక్ష్యంగా పనులు చేస్తున్నామన్నారు. పెనకసమ్మయ్య కుటుంబానికి కాంగ్రేసు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఏగ్రామంలో సమస్య వచ్చినా సమాచారం తెలిస్తె చేదోడు, వాదోడుగా చేయుతనిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజు, మాజీ సర్పంచ్ ఊకె మోనిక, గోవిందరావుపేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, గొంది కిరణ్ , వాసం శ్రావణ్ , తదితర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలీసుల మాటలకు అర్థాలే వేరులే

( పరకాల ప్రభాత వార్త )

పరకాల పట్టణంలో ప్రజలకు ఆటంకం కలిగించే ఎలాంటి వారే వాటినైనా తొలగిస్తామని ప్రకటించడం పట్ల జనం ఆనందం వ్యక్తం చేశారు. ఆ ప్రకటన ఎలాంటిదంటే పోలీసుల మాటలకు అర్థాలే వేరు అన్న చందంగా ప్రజలు అభివర్ణిస్తున్నారు. పరకాల పట్టణ ప్రధాన రహదారుల్లో దౌర్జన్యంగా కబ్జా చేసిన స్థలాల్లో అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఆ వ్యాపారుల కారణంగా ప్రధాన రహదారుల్లో దుకాణాల ముందు వాహనాలు నిలుపడానికి (పార్కింగ్)కు స్థలంలో సదరు కస్టమర్లు రోడ్డు మీదనే వాహనాలు నిలిపి తమకు కావాల్సిన సరుకులు ఖరీదు చేసుకునే దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రధానంగా ఈ సమస్యపై దృష్టి సారించాల్సింది ఆర్ అండ్ బి అధికారులు. తదుపరి ట్రాఫిక్ జామ్ లేకుండా కాకుండా నివారణ చర్యలు చేపట్టాల్సింది పోలీసు వ్యవస్థ. చివరివంతుగా పురపాలక సంఘం పాలకులు సైతం బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుమీద చిరు వ్యాపారం చేసే వద్ద ఖరీదుకు వెళ్లిన కించపరిచే విధంగా మాట్లాడడం వారికి ఆనవాయితీ. ఇటీవల బస్ స్టేషన్ చౌరస్తా సమీపంలో ఇద్దరు వ్యాపారులు గొడవపడి చెప్పులతో కొట్టుకుని పోలీస్ స్టేషన్ గడప తొక్కారు. అయినా చర్యలు శూన్యమని జనం విడ్డూరంగా చెప్పుకుంటున్నారు. దాని మూలాలను కనుగొని అరికట్టాల్సిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంతో ఆ చిరు వ్యాపారులు రెచ్చిపోతున్నారు. ఒక దశలో వారి కోసం పశువుల సంతస్థలంలో వ్యాపారం కొనసాగించాలని తరలించడం కూడా జరిగింది. రాజకీయ పలుకుబడితో ఎలాస్టిక్ లా ఎక్కడినుంచి వచ్చారో అక్కడే అడ్డా ఏర్పాటు చేసుకోవడం పాలకుల పనితీరుకు నిదర్శనం. ప్రజానీకానికి ఆటంకం కలిగించే ఎలాంటి వాటినైనా, వ్యక్తులనైనా వదిలే ప్రసక్తి లేదని ఓ పోలీసు ఉన్నతాధికారి సమాధాన పరచడం గమనార్హం. ఆ చర్యలు ఏనాటికి మొదలవుతాయో అని జనం సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ

ప్రభాత వార్త విద్యా విభాగం హన్మకొండ ఆగష్టు 7:



స్థానిక పల్లగుట్ట జడ్ పి ఉన్నత పాఠశాలలోని 161 మంది విద్యార్థులకు 35 వేల రూపాయల విలువ గల స్పోర్ట్స్ యూనిఫామ్ దుస్తులను స్థానిక గ్రామ వాస్తవ్యులు,లయన్స్ క్లబ్ శివునిపల్లి మాజీ అధ్యక్షులు మరియు తిరుమలగిరి తహసిల్దార్ భాశెట్టి హరి ప్రసాద్ వారి తండ్రి కీర్తిశేషులు బాసెట్టి రాములు గారి జ్ఞాపకార్థం విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో భాశెట్టి హరి ప్రసాద్ పాల్గొని మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని , చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, తాను చదువుకున్న పాఠశాలకు సహాయం అందించాలనే ఉద్దేశంతో తన తండ్రి గారి జ్ఞాపకార్థంగా పాఠశాల విద్యార్థులందరికీ స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేశామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఘన్పూర్ స్టేషన్ మాజీ జడ్పిటిసి శ్రీమతి బాశెట్టి వనజ, వారి కుమారుడు శ్రీ బాశెట్టి జయ ప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పెనుమాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్యాంసుందర్రావు, సౌభాగ్యలక్ష్మి ,, నరసింహారావు, ప్రకాష్, సురేష్, లక్ష్మి ,, అలకానంద, శోభారాణి, యాకూబ్ పాషా, రమేష్, అరుణ, దేవ్ సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

పరకాల ఆగస్ట్ 7 (ప్రభాత వార్త)

పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని పురపాలక సంఘం ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఒకటో వార్డు ఎస్సీ కాలనీలో కోడెపాక. లావణ్య నాగరాజుకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందుతాయన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను



నిజం చేస్తుందన్నారు. అర్హులు ఎవరైనా ఇండ్లు మంజూరు కాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వారికి కూడా ప్రభుత్వం తప్పకుండా ఇండ్లను మంజూరు చేస్తుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు కోమల, బొచ్చు జెమిని, బొమ్మకంటి చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు.

# ఆ పునాదులకు రూ.లక్ష నో సొంతింటి కల అప్పుల పాలు

( పరకాల ప్రభాత వార్త )

ఆ ఇంటి నిర్మాణ పునాదులు బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి దశలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూం మంజూరు నిర్మించినవి. ఆ సమయంలో పదవిలో ఉన్న ప్రజాప్రతినిధులు తమ పరిధిలోని ప్రాంత లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి పునాదులు వేశారు. వాళ్ళ చేతి దుశ్శకునమో ఏమోగానీ లబ్ధిదారులు రూ.లక్షకు పైగా అప్పులు చేసి పునాదుల వరకు నిర్మాణం చేసుకున్నారు. అదేమో గానీ తెల్లవారకముందే ఇంద్రుడు కోడిపుంజులా కూతపెట్టినట్లుగా ఎన్నికల కోడ్ కూసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం కొట్టుకుపోయింది. అది పరకాల ప్రాంత డబుల్ బెడ్ రూం లబ్ధిదారుల పాలిట శాపంగా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేయగా పునాదులు నిర్మించుకున్న వారికి రూ.లక్ష మంజూరు కావని అధికార పార్టీ నాయకులు కరాఖండిగా చెబుతున్నారని లబ్ధిదారులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పునాదులకు బిల్లు రాదంటే వారేమైన బిఆర్ఎస్ సంతింటినా అని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ప్రజాపాలన పేరుతో పేదలందరికి సంక్షేమ పథకాలను అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో అనాటి లబ్ధిదారులు ఉన్నారు. ఆ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న వారు ప్రస్తుతం కూడా ఉన్నారు. అంతేగాకుండా ఏకంగా హౌజింగ్ బోర్డు అనే శాఖనే మాయం చేసిందని అప్పట్లో ఆరోపణలు కోకొల్లలు. దానిని బట్టి చూస్తుంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ విధానాన్నే అనుసరిస్తుందన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఆ లబ్ధిదారులు కేసీఆర్ హయాంలో నిరుపేదలు... కాంగ్రెస్ హయాంలో కాదా ఆ ఓటర్లు అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు14 మందికి జరిమానా

పరకాల ఆగస్ట్ 7 (ప్రభాత వార్త )

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పరకాల సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కొప్పుల శంకర్ ఒక్కరికి జైలు శిక్ష విధించినట్లు పరకాల సీఐ క్రాంతికుమార్ తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపిన పరకాల మున్సిపల్ విలీన గ్రామం సీతారాంపురం కు చెందిన పేర్వాల రమేష్ కు రూ.500ల జరిమ ానాలతోపాటు ఒక్క రోజు సాధారణ జైలు శిక్ష విధించారని సీఐ వివరించారు. అలాగే మరో 14 మందికి మెజిస్ట్రేట్ జరిమానా విధించినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రాణాలు కోల్పోవడం, ప్రమాదాల బారిన పడడమే కాకుండా కుటుంబాలకు శిక్ష వేసిన వారు అవుతున్నారని తెలిపారు. మద్యం సేవించి వాహనాల నడుపుతూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వాహనాలు నడిపే వాహనదారులు తప్పకుండా వాహనాలకు సంబంధించిన ధ్రువ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తప్పనిసరిగా పోలీస్ శాఖ సూచనలు పాటించాలని తెలిపారు.




# ఎస్సీ కాలనీలో వీధి దీపాలను ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

రాయపర్తి ప్రభాత వార్త ఆగస్టు 7

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామం లోస్థానిక నాయకులు, ఎస్సి కాలనీలో ప్రజల వినతి మేరకు ళీళీళి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్త కరెంటు స్తంబాలు వేపించి, విధి లైట్ లను అమర్చి, ఈ రోజు ప్రారంభించిన.ళీళీళి ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యకనరాయణ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఐత రామ్ చందర్ ళీళీళి ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్ మండల పార్టీ ముఖ్య నాయకులు గబ్బేట యాకయ్య, సదా శ్రీనివాస్, గుడెల్లి వెంకటయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, గూబ అశోక్, ఉబ్బని సింహాద్రి, ఐత రాజు, పెద్దగోని జీవన్, బల్లెం యాదగిరి, ఉబ్బని మధు, చందు లక్ష్మన్, ప్రవీణ్,స్థానిక నాయకులు అయిన గూబ ఎల్లయ్య ముదిరాజ్ ముదిరాజ్ పోతుల కొమురుమాళ్ళు, పొన్నం కుమార్, ఇంతలా కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పిఎస్ స్థలాన్ని సందర్శించిన వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్

ఐనవోలు,ప్రభాతవార్త

మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంకు ఎదురుగా గతంలో పోలీస్ స్టేషన్ కి కేటా యించిన స్థలాన్ని వరంగల్ ఈ స్ట జోన్ డిసిపి అంకిత్ కుమార్ గురువారం సందర్శించారు.అందుకు సంబంధించిన పలు వివరాలు అడగగా గతంలో పోలీస్ స్టేషన్ కు ఒక ఎకరం మాత్రమే కేటా యించారని,స్థానిక ఎమ్మెల్యే నాగరాజు చొరవతో తాసిల్దార్ విక్రమ్ కుమార్ సహకారంతో అట్టి స్థలం పక్కకు ఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కే టాయించినట్లు తెలియపరిచా రు.త్వరలోనే పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం పూర్తి చేస్తా మని ఈ సందర్భంగా డిసిపి హామీ ఇచ్చారు.అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాత్ ఫైండర్ స్కూల్ ప్రిన్సిపల్ సుభాన ్ద్దీన్,ఉపాధ్యాయులు,విద్యార్థులు మామునూరు ఏసిపి వెంకటేష్ మామునూరు,పర్వతగిరి సీఐ లు రమేష్,రాజగోపాల్,మామునూరు ఎస్సై శ్రీకాంత్,తాసిల్దార్ విక్రమ్ కుమార్,స్థానిక ఎస్సై వ్నస్త శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ వేద లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

. శాయంపేట,ఆగస్ట్ 7,(ప్రభాతవార్త)

శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో గురువారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు పాఠశాల హెచ్ఎం విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలు కట్టి స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విజయ్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండే విద్యార్థులకు బంధాలు బంధుత్వాలపై అవగాహన కలిగే విధంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి, సౌందర్య, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# 3 వ వార్డు మాజీ కౌన్సిలర్ పోరండ్ల వినతి

పరకాల ఆగస్ట్ 7 (ప్రభాత వార్త )

పరకాల పురపాలక సంఘం పరిధిలోని పోచమ్మ దేవాలయం వద్ద జాతీయ రహదారిపై ర్యాంపు ఏర్పాటు చేయాలని మున్సిపల్ 3వ వార్డు మాజీ కౌన్సిలర్ పోరండ్ల సంతోష్ మున్సిపల్ వార్డు ఇన్చార్జికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోరండ్ల సంతోష్ మాట్లాడుతూ.. శ్రావణ మాసం సందర్భంగా పరకాల పట్టణంలోని ప్రజలు పోచమ్మ దేవాలయంలో బోనాల జాతర జరుపుకుంటారన్నారు. పరకాల భూపాలపల్లి జాతీయ రహదారిపై నిత్యం భారీ వాహనాలు రాకపోకలు కొనసాగించడంతో భక్తులకు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి భక్తుల సౌకర్యం కోసం జాతీయ రహదారిపై ర్యాంపు ఏర్పాటు చేసి బోనాల జాతర జరిగే రోజుల్లో పారిశుధ్యం, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో,7 ఆగస్టు, ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఉదయం ఖిలా వరంగల్లోని ఖుష్ మహల్ మైదానంలో నిర్వహించే వేడుకల్లో జండా వందన



కార్యక్రమాన్ని అవసరమైన అన్ని ఏర్పాట్లు, వేదికను అలంకరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు ఇతర అతిధులకు వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ లో రైన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించిన సాధించిన ప్రగతిని చాటి చెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్లను, ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగేలా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారి ను ఆదేశించారు. అంబులెన్స్ అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆయా శాఖలలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతిపాదనలు గడువులోగా అందించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి ్ర, డి జెడ్ పి, సిఈ ఓ రామిరెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిఆర్ డి ఓ కౌసల్యాదేవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో ,7 ఆగస్టు, ప్రభాత వార్త



వరంగల్ పట్టణంలోని 3వ డివిజన్ పైడిపల్లిలో రెండు పడక గదుల భవన సముదాయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ లలో ఆర్ అండ్ బి శాఖచే చేపడుతున్న మరమ్మతులు, ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు, ఎలక్ట్రికల్ పనులను పరిశీలించారు. వేగవంతంగా పూర్తి చేసి దివ్యంగ లబ్ధిదారులకు అందించుటకు సిద్ధం చేయాలనీ అన్నారు. బల్దియా ఆధ్వర్యంలో నిర్మించిన అంతర్గత రోడ్డును కలెక్టర్ పరిశీలించి, ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటి గ్రినరిని పెంచుటకు బల్దియా ఉద్యానవనాల అధికారినకు పలు సూచనలు చేశారు. ఈ ప్రాంత ప్రక్కకు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఎన్పిడిసిల్ ఎస్ ఈ గౌతమ్ రెడ్డి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రాజెందర్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, తహాశీల్దార్ ఇక్బాల్, తదితరులు ఉన్నారు.

# నీటి పన్ను వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించండి

## నగర మేయర్ గుండు సుధారాణి రెవెన్యూ అధికారులు సిబ్బంది తో నీటి పన్ను వసూళ్ల పై సమీక్ష

వరంగల్ బ్యూరో,ఆగస్టు 7, ప్రభాత వార్త



నీటి పన్ను వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ అధికారులు సిబ్బంది తో నీటి పన్ను వసూళ్ల పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో మేయర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పి ఓ ఎస్ మిషన్ లకు ట్రాకింగ్ వ్యవస్థ ఉంటే ఐసిసి కేంద్రానికి అనుసంధానం చేయాలని వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగం గా భువన్ సర్వే చేపట్టాలని ,గత 5 సం.ల నుండి పేరుకు పోయిన రూ.48 కోట్ల నీటి పన్ను లు బకాయిల ను ఆయా ప్రాంతాలు, బిల్.కలెక్టర్ ల వారిగా వసూళ్ల చేపట్టాలని కమర్షియల్ నల్లా కనెక్షన్ లను గుర్తించి వాటి బకాయిలు వసూళ్ళు చేయాలని నీటి సరఫరా కు సంబంధించి కార్పొరేషన్ ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రతి రోజు 300 మంది పన్ను బకాయిదారుల ను గుర్తించి వారికి ఫోన్ కాల్స్ చేసి పన్నులు చెల్లించేలా చూడాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ జి ,రవీందర్ ఆర్ ఓ లు శ్రీనివాస్ షహజాది బేగం ఐ టి మేనేజర్ రమేష్ ఆర్ ఐ లు బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మహాసభ గోడ పత్రిక ఆవిష్కరణ

భీమదేవరపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త:

ముల్కనూరులోసిపిఐ రాష్ట్ర మహాసభల గోడపత్రికను సిపిఐ నాయకులు ఆవిష్కరించారు. గురువారం రోజున అంబేద్కర్ కూడలి వద్ద సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ హాజరై పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ సిపిఐపార్టీ ఏర్పడి100 సంవత్సరాల సందర్భంగా ఈనెల 20, 21, 22 వరకు మేడ్చల్ జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలు అత్యంత ప్రాముఖ్యత ఏర్పడిందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ పోరాటాల చరిత్ర కలిగినదని దేశ స్వతంత్ర ఉద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో పార్టీ చేసిన సేవలను, స్మరిస్తూ భవిష్యత్తులో పార్టీలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బలమైన ఉద్యమాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం తిరుమల చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో పేదలు వేసుకున్న గుడిసెల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని మహాసభలో డిమాండ్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంచాల రమాదేవి జిల్లా కౌన్సిల్ సభ్యులు కొంగర రామచంద్ర రెడ్డి మండల కార్యదర్శి ఆదరి రమేష్ సుంచు కుమారస్వామి కిషన్ చిలక శీను బోడ బాలరాజు సరిత తదితరులు కామ్రేడ్స్ పాల్గొన్నారు

# సైబర్ క్రైం వలలో చిక్కుకోవద్దు

## ఆన్లైన్ మోసాలల్లో అవగాహన అవసరం

## సైబర్ క్రైం పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సైబర్ క్రైం ఆధ్వర్యంలో జాగరుకతా దినోత్సవం

## సైబర్ క్రైమ్ డి.ఎస్.పి కలకోట గిరి కుమార్

వరంగల్ క్రైం ఆగస్టు 7 ప్రభాతవార్త



యువతీ యువకులు సైబర్ క్రైం వలలో చిక్కుకోకుండా అప్రమత్తంగా ఉండాలని నగర సైబర్ క్రైమ్ డి.ఎస్.పి కలకోట గిరి కుమార్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండలం అనంతసాగర్ లో గల సుమతి రెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్, తెలంగాణా సైబర్ సెక్యూరిటీ బ్యూరో, వరంగల్ ఆధ్వర్యంలో సైబర్ జాగరుకతా దినోత్సవం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి సైబర్ క్రైం డి.ఎస.పి ముఖ్య అతిధిగా పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సైబర్ నేరాలు, ఆన్లైన్ భద్రత గురించి అవగాహన కల్పించి సైబర్ నేరాలు డిజిటల్ అరెస్ట్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ క్రైమ్ సోషల్ మీడియాలో జరగకుండా వాటి అవగాహన పెంపొందించే విధంగా పోటీలు నిర్వహించడం జరిగింది. క్విజ్, నాటకం, షార్ట్ వీడియో, రిలీజ్ పోస్టర్ పోటీలలో సైబర్ నేరాలు ఆన్లైన్ భద్రత అంశంపై పోటీలు నిర్వహించడం జరిగింది. ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలతో ప్రోత్సహించారు. డిజిటల్ అరెస్ట్ నకిలీ పెట్టుబడుల పేరిట మోసాలు, ఆన్లైన్ నకిలీ కరెంట్ బిల్ మోసాలు, లోన్ యాప్స్, సైబర్ కాల్స్, ఏపీకే ఫైల్స్ సోషల్ మీడియా ప్రకటనలకు సంబంధించి క్రెడిట్ కార్డ్ డెబిట్ కార్డ్ వివరాలతో డబ్బులు ఖాళీ చేస్తున్న విషయమై, ఫోటోలు మార్ఫేసి కొరియర్ సంస్థ నుండి ఫోన్ కాల్స్ అంశాలలో జరిగే మోసాల విధానం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైం బారిన పడితే రిపోర్టు చేసే విధానం విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. సైబర్ క్రైమ్ సంబంధించి 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి రిపోర్ట్ ఎలా చేయాలి లేదా www.cybercrime.gov.in అను వెబ్సైట్ నందు రిపోర్ట్ చేయాలో తెలిపారు. ప్రతి స్టేషన్ నందు ప్రత్యేకంగా సైబర్ వారియర్స్ ను ఎంపిక చేసి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ యాసీన్, ఎస్సైలు చరణ్, శివ సైబర్ క్రైమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాల యాదగిరిరావుకు పుట్ట మధు పరామర్శ

మల్హర్‌రావు, ఆగస్టు 7, ప్రభాతవార్త



మండలంలోని ఎడ్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు వాల యాదగిరిరావును హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్లో శస్త్ర చికిత్స జరుగగా గురువారం మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని

# పెన్షన్ ల సాధనకై జిల్లాకు తరలివెళ్లిన వికలాంగులు

## పెంచిన పెన్షన్లు అమలు చేసేదాకా ఉద్యమిస్తూనే ఉంటాం

## ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ ఆడ్డూరి అనిల్ మాదిగ

## మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ

ప్రభాత వార్త ఎల్కతుర్తి

కాంగ్రెస్ హామీగా ఇచ్చిన పెన్షన్లు అమలు చేసేదాకా ఉద్యమిస్తూనే ఉంటామని అన్నారు ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డురి అనిల్ మాదిగ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ గురువారం రోజున మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో హసన్ పర్తి మండలంలోని ఎంటీఆర్ ఫంక్షన్ హాల్ లో జరగబోయే పెన్షన్ దారుల సన్మాహక సమావేశానికి బయలుదేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో వికలాంగులకు 6 వేల రూపాయలు వృద్ధులు, వితంతువులు, డయాలసిస్, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు 4 వేల రూపాయల పెన్షన్ అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అమలు చేస్తామన హామీ అమలు కాలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని లేని పక్షాన పెద్ద ఎత్తున ఆరోగ్యశ్రీ పథకం సాధించుకున్న తరహాలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టుతామని పేర్కొన్నారు. ఆగస్టు 13 తేదీన చలో హైదరాబాద్ లక్షలాది మంది వికలాంగులు వృద్ధులు వితంతులతో కూడిన భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు సభ నిర్వహణ జరగకముందే పెంచిన పెన్షన్లు అమలు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు పెన్షన్ల హక్కుల సాధనకై ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వి హెచ్ పీ యస్ జిల్లా నాయకులు మారుపాక రవి నార్లగిరి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ జిలుగుల అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాస్ ఐలయ్య పవన్ ప్రశాంత్ ఐలమ్మ రమేష్ రాధమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# దేశానికి, ధర్మానికి రక్షగా నిలుద్దాం

**- వీహెచ్‌పీ ఆధ్వర్యంలో**

## వైభవంగా రక్షాబంధన్ ఉత్సవం

*జనగామ కల్చరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అన్నా చెల్లెలు, అక్కా తమ్ముల ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు వెల్లివిరిసే విధంగా, సమాజం పట్ల, ధర్మం పట్ల తమ బాధ్యతలను గుర్తు చేసే విధంగా రక్షాబంధన్ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని పురుషులకు రక్షాబంధన నిర్వహించారు. సామూహికంగా మంగళహారతులు పట్టారు. అనంతరం తీపి మిఠాయి పంచుకున్నారు. అనంతరం ఖినేను మీకు రక్ష, మీరు నాకు రక్ష, మనందరం దేశానికి, ధర్మానికి, సమాజానికి రక్షణగా నిలుద్దాంఖి అంటూ సంకల్పం చేసారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ సమాజమే మన కుటుంబంగా భావించి ప్రతీ



స్త్రీలో మాతృమూర్తిని, సోదరిని చూసుకోవాలని తద్వారా పరస్పర అనుబంధం, విలువలతో కూడిన సమాజాన్ని నిర్మాణం చేయగలమని, మన బాధ్యత పెరుగుతుందని అన్నారు. లవ్ జీహాద్ వంటి కుట్రల్లో చిక్కకుండా మన ఆడపడుచులను కాపాడుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు ఎదుర్కుంటున్న సమస్యల నివారణకు మనవంతు బాధ్యతగా కృషిచేయాలన్నారు. యువతలు మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని, కట్టు బొట్టు మాట, గుడి బడి నుండే మార్పు మొదలవ్వాలని, అందుకోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గా వాహిని కన్వీనర్ బొల్లు ఝాన్సీ, విశ్వహిందూ పరిషత్ మాతృ మండలి సభ్యులు గజ్జెల అలివేలు, జక్కా జ్యోతి, ఇందిర, మంజుల, కవిత, సుజాత, శ్రీవాణి తదితర మహిళలు పాల్గొనగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, బచ్చు బాలనారాయణ, కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, యెలసాని రాంబాబు, పట్టణ అధ్యక్షులు అంబటి బాలరాజు, ఉపాధ్యక్షులు తాడూరి సంతోష్ రాజ్, సుల్తాన్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కుందారపు బైరునాథ్, రాజేశ్వర్ భార్గవ, పోచన్న, యాదగిరి రెడ్డి, భజరంగ్ దల్ అనిల్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

## ఘనంగా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

*జనగామ టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త :*




జనగామ పట్టణంలోని మినీ స్టేడియం ధర్మకంచలో జావిలిడే, కిడ్స్ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు వచ్చే ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాయని, 2శాతం పొజిషన్ కూడా ఉపయోగపడుతుందని, ప్రతీఒక్కరు విధిగా ఆటల్లో పాల్గొని శారీరక ఆరోగ్యం పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా యంత్రాంగం సహకరించిందని ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు చేయడానికి మాకు ఇది ఒక ఉత్సాహం లాంటిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి బైరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి, తెలంగాణ క్రీడల నిర్వహణ కార్యదర్శి పగడాల వెంకటేశ్వర్‌రెడ్డి, జనగామ జిల్లా అదర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, కోశాధికారి ఆవుల అశోక్, నిర్వహణ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కిరణ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు సుగుణాకర్, హనుమంతరావు గజ్జెల్లి రాజు, కిష్టయ్య, గౌర్సింగ్ ఆడెపు శ్రీనివాసు, పాండ్యా, నాగరాజు, కొద్దూస్, దిలీప్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం.. లబ్ధిదారులకు అవస్థలు..!

**- ఫోటోక్యాప్చర్ కావడంలేదని లబ్ధిదారులను తిప్పుకుంటున్నవైనం..!!**

*నర్మెట, ఆగస్టు 7 ప్రభాతవార్త :*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదింటికల ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించినా లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం బిల్లులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ సర్పంచ్ ఆ మెడపు కమలాకర్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నక్షల రవి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పనులు ప్రారంభించి బేస్మెంట్ లెవెల్ పూర్తయినా ఫోటో క్యాప్చర్ కావడం లేదంటూ గ్రామ పంచాయితీ కార్యదర్శి లబ్ధిదారులను తిప్పుకోవడం సరికాదని వారు అన్నారు. ఇది పంచాయతీ కార్యదర్శి అధికారుల నిర్లక్ష్యమేనని, ఎంపీడీవో చొరవ తీసుకొని ఇండ్ల నిర్మాణానికి అనుమతులు, ఇంటి నెంబరు కేటాయించేలా చర్యలు చేపట్టి లబ్ధిదారులకు న్యాయం చేయాలని వారు కోరారు. సమావేశంలో గడపురం శశిర, ముక్కెర మహేందర్, లబ్ధిదారులు కృష్ణవేణి, కవిత, నందిని, కనకయ్య, రేఖ, సంతోష, కవిత తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణపై అవగాహన

*తరిగొప్పుల, ఆగస్టు 7 ప్రభాతవార్త :*



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా తరిగొప్పుల మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నులిపురుగులు నివారణపై అవగాహనా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఏఎన్ఎంలకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశాలకు ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ పరుశరాములు, డిపిఎంఒ పద్మావతి అవగాహన కల్పిస్తూ నులిపురుగులు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, విద్యపై ప్రతికూల ప్రభావం చూపుతాయని, వీటి నివారణే లక్ష్యంగా అందరూ పనిచేయాలని, ఆల్బెండజోల్ టాబ్లెట్స్ పిల్లలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రంగమ్మ, మెడికల్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులు పరిష్కరించిన సమాచార కమిషనర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



గురువారం జిల్లాలో పర్యటించిన సమాచార కమిషనర్ సమాచార హక్కు చట్టం క్రింద దరఖాస్తు చేసుకున్న వాటిని కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జనగామ ఆర్డీఓ గోపిరామ్ ఆధ్వర్యంలో సమగ్రంగా పరిశీలించి వివిధ శాఖలకు చెందిన పెండింగ్‌లో ఉన్న 36 దరఖాస్తులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిణి అంబికా సోని, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రాణాప్రతాప్, బి.సి. అభివృద్ధి అధికారి రవీందర్, ఎస్సి అభివృద్ధి అధికారి విక్రమ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి. మాధవిలత లు లైజన్ అధికారులుగా వ్యవహరించగా ఆయా విభాగాలకు చెందిన పౌర సమాచార అధికారులు, పిటిషన్ దారులు సహకరించగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు పరిష్కారమయ్యాయి.

## కేజీబీవీ హాస్టల్‌లో ఏఎన్ఎం ఔట్‌సోర్సింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**- స్పెషల్ ఆఫీసర్ డి.రాణి**

*జనగామ రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త :*



జనగామ మండలం చౌడారం గ్రామంలోని కేజీబీవీ హాస్టల్‌లో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టుకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీచేయుటకు అర్హులైన వారినుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ డి.రాణి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఏఎన్ఎం పోస్టుకు ఇంటర్మీడియట్ ఏఎన్ఎం విద్యార్హత కలిగి ఉండాలని, పోస్టుకు వేతనం రూ.7,800 ఉంటుందని, జనగామ మండలానికి చెందిన అర్హతగల మహిళా అభ్యర్థులు ఈనెల 11వ తేదీ సాయంత్రం 4గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9010931250 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఆర్టీఐ అప్పీళ్ళపై సకాలంలో తీర్మానం కోసం వినతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త, జనగామ ఎడ్యుకేషనల్ సోషల్ అండ్ సివిక్ ఆర్గనైజేషన్ (జెఇఎస్‌సీఓ – నిర్మాణంలో) వ్యవస్థాపకుడు మొహమ్మద్ తఫ్జిల్ తెలంగాణ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్‌ను గురువారం కలిసారు. ఈసందర్భంగా ఆర్టీఐ రెండవ అప్పీలు, ఫిర్యాదుల పరిష్కారం త్వరితగతిన చేయవలసిన అవసరం పై వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "సెకండ్ అప్పీళ్లు, ఫిర్యాదులు కొన్ని ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని, దీనివల్ల సమాచార హక్కు లభించక ప్రజలు న్యాయం నుండి దూరమవుతున్నారు. ఖి"ఆలస్యమైన న్యాయం, న్యాయం కాదు" అన్నట్లు, న్యాయప్రక్రియ వేగవంతం కావాలి," అని అభిప్రాయపడ్డారు. వారి ప్రతినిధి పత్రంలో ప్రధాన సూచనలు చేశారు. 90 రోజుల్లోపు అప్పీలను పరిష్కరించే కఠిన గడువును అమలు చేయాలని, రియల్ టైం ట్రాకింగ్ సిస్టం అందుబాటులోకి తేవాలని, జిల్లా స్థాయిలో తరచుగా హియరింగ్స్ నిర్వహించాలన్నారు.. ప్రత్యేక పెండింగ్ క్లియరెన్స్ డ్రైవ్ చేపట్టాలి అని తెలియజేసినట్లు తెలిపారు .

## చిల్పూర్ ఆలయ అభివృద్ధికోసం వినతి

*చిల్పూర్, ఆగస్టు 7 ప్రభాతవార్త :*

చిలుపూర్ మండలకేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయాని(తెలంగాణ తిరుపతి)కి వచ్చే భక్తులకు వసతి కల్పించేందుకు వసతి గదులు, కొండపైకి రవాణా మార్గం కోసం రూ.9.97 కోట్లను మంజూరు చేయాలని, దానితో ఆలయం ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఎంపీ కావ్య కేంద్రమంత్రి షెకావత్‌ను కలిసి వినతిపత్రం అందించి వివరించారు. జిల్లా పరిధిలో ఉన్న ఆలయాల అభివృద్ధికి రూ.185 కోట్లతో ఆలయాల పునరుద్ధరణ పనులు చేపడితే వరంగల్ నగరం ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రసిద్ధి చెంది పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దబడుతుందని ఎంపి కావ్య మంత్రికి వివరించినట్లు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి

**-సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్**

**జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్**

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



42 శాతం బీసీలకు రిజర్వేషన్లను ఎస్సీ కుల వర్గీకరణకు భారత రాజ్యాంగం ద్వారా సవరణ చేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ చేర్చి బిల్లులను ఆమోదించాలని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేటలోని న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పెంపుదల ఎస్సీ కులాల వర్గీకరణకు శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదం పొందింది రాజ్యాంగ సవరణ 9వ షెడ్యూల్లో చేర్చడం ద్వారా చట్టబద్ధతను కోరిందన్నారు. రాజ్యాంగ సవరణ అనేది కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యత బిజెపి మోడీ ప్రభుత్వం తెలంగాణ శాసనసభ ఆమోదాన్ని బేసరత్తుగా పార్లమెంట్లో బిల్లు పెట్టాలని, బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ఆమోదించాలని, ఎస్సీ కులాల వర్గీకరణ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోవు కాలంలో బీసీల ఎస్సీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు జక్కుల తిరుపతి, బరిగల కుమార్, గొర్రె ప్రదీప్, ఐ ఎఫ్ టి యు నాయకులు కొత్తూరు రవి. గొల్లన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

# హాస్టల్ బిల్లులను విడుదల చేయాలని

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



హాస్టల్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ ఏ బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో గారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో గత జనవరి నుండి నేటి వరకు ఎస్సీ ఎస్టీ హాస్టల్ డైట్ బిల్స్, రాలేకపోవడంతో హాస్టల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతూ హాస్టల్లో ఉండే పరిస్థితి నెలకొందని అన్నారు. అదే విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ కళాశాల హాస్టల్లో సొంతభవనాలకు లేకపోవడం వలన అద్దె భవనంలో అరకొర వసతుల మధ్యలో ఉంటూ కాలం వెలదీసే పరిస్థితి నెలకొందని అన్నారు, అద్దె భవనాలకు, గత రెండు సంవత్సరాల కాలం నుండి అద్దె చెల్లించకపోవడం వలన విద్యార్థులను హాస్టల్లోకి అనుమతించని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు కావున అధికారులు స్పందించి హాస్టల్ డైట్ బిల్లు మరియు అద్దె భవనాలకు కిరాయి చెల్లించి, హాస్టల్లో ఉన్న నెలకొన్న సమస్యలు పరిష్కరించాల్సిందిగా ఆర్డీవోని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ ,వినయ్, శ్రీకాంత్, రాకేష్, ప్రమోద్, కుమార్, తేజ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# సాంఘీక సంక్షేమ వసతి గృహాను నిర్మించాలి

**-పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్**

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



సొంత సాంఘీక వసతి గృహాలను నిర్మాణం చేపట్టి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులోకి తేవాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ డిమాండ్ చేశారు. గురువారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో ఉషారాణి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ నర్సంపేట సంక్షేమ హాస్టల్లో రోజురోజుకి విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని వారికి సరిపడా సంక్షేమ వసతిగృహాలు లేవని ఉన్న హాస్టలు సొంత భవనాలుగా లేకపోవడం దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. విద్యార్థులకు సరిపడా బీ.సీ,ఎస్సీ,ఎస్టీ వసతిగృహాల్లో సరియైన వసతులు,సౌకర్యం లేవని,విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతి గృహాలు లేకపోవడం వల్ల ఎంతోమంది విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లలో ఫీజులు కట్టలేక చదువులను మానేస్తున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని హాస్టల్లో సీట్ల సంఖ్యను పెంచాలని,విద్యార్థులకు సరిపడా బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ సొంత భవనాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నర్సంపేటలో నూతన ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలుర, బాలికల కళాశాల హాస్టల్స్ (ఎస్ఎంహెచ్) ను ఏర్పాటు చేయాలని తదనుగుణంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్, ప్రశాంత్, కిషన్, రాకేష్, శ్రీకాంత్, చరణ్, వినయ్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



మండలం లోని బోజ్యానాయక్‌తండాలో బానోతు మంగమ్మ(75) అనే వృద్ధురాలు అనారోగ్యంతో తెల్లవారు జామున మృతిచెందగా వారి కుటుంబానికి బీఎస్‌తండా వారియర్స్ సొసైటి తరుపున గురువారం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శలో బీఎన్‌తండా వారియర్స్ సలహాదారులు ఎన్.నాదం, అధ్యక్షులు శంకర్, సిఐ అసోసియేట్ అధ్యక్షులు భూక్య వీరనన, ఉపాధ్యక్షులు అజ్మీర సూరయ్య, వారియర్స్ సభ్యులు బీ.వీరన్న, ఏ.మంగులాల్, ఆంగోతు వీరన్న, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో రక్షాబంధన్

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



పట్టణంలోని రామాలయం పాఠశాల ఆవరణలో గల అంగన్వాడి విద్యార్థిని విద్యార్థులకు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, స్టాఫ్ కు బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు జ్యోతి బెహన్ గారు,నర్సంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీవో మధురిమ హాజరై మాట్లాడుతూ సోదర సోదరీ భావాలను పెంపొందించే ఈ రక్షాబంధన్ కార్యక్రమం పిల్లలతో నిర్వహించుకోవడం చాలా ఆనందదాయకమని, ప్రేమ, స్నేహం, సౌభ్రాతృత్వం పెంపొందించుకోవాలని, సమాజంలో ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని, శాంతియుత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలచే ధ్యానం చేయించి, మిఠాయిలు పంపిణీ చేశారు. జ్యోతి బెహన్, సీడీపీవో మధురిమ, బ్రహ్మ కుమారీస్ వీరలింగం, సుభద్ర, ఐసీడీఎస్ నర్సంపేట సూపర్ వైజర్ రమ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, ఉపాధ్యా యులు రవీందర్ ,వెంకటేశ్వర్లు, పద్మ, స్థానిక అంగన్వాడి టీచర్ నల్ల భారతి, ఎండి. గౌసియా, ఆయా సునీత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి సీనియర్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు ఠాకూర్ రవీందర్‌సింగ్ మృతి చెందడంతో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గురువారం పరామర్శించి మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయనతో పాటు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కూనమళ్ల పృథ్వీరాజ్,వనపర్తి మల్లయ్య,శీలం సత్యనారాయణ,రవీందర్ రెడ్డి, కుంభం కోమల్ రెడ్డి,పొదిళ్ల రామచందర్,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ గారు, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బానోత్ రమేష్, పట్టణ కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, కాసుల నాగేంద్రబాబు,వరంగంటి రాజకుమార్, తప్పెట్ల సతీష్, చిలువేరు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, వైద్య రంగాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



విద్యారంగాన్ని, వైద్య రంగాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని ఏఐఎఫ్డిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్గ నాగరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని నర్సంపేట డివిజన్ కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజ్ మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో విద్యార్థి సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుందని, విద్య వైద్యం ప్రభుత్వ రంగంలో ఉండాలని ప్రైవేటు రంగంలో ఉండకూడదని రాజ్యాంగం కల్పించిన విద్యా వైద్యం హక్కులను ప్రభుత్వాలు పేడ చెవిన పెడుతున్నాయని వారు అన్నారు. ప్రభుత్వాలు నేటికీ కూడా కార్పొరేట్ విద్యా వైద్యమును ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య వైద్య రంగాలపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని వారు అన్నారు. చివరికి మంత్రులు ముఖ్యమంత్రులే ఈ కార్పొరేట్ విద్య, వైద్య కళాశాలలకు ప్రారంభం చేస్తున్నారు అంటే ఏ మేరకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను గౌరవించడం జరుగుతుందని నేటి విద్యార్థి యువత ఆలోచించాలని వారు విద్యార్థి యువజన లోకానికి పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేద ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా ఇచ్చేది లేదు. విద్య వైద్యం అందరికీ అందనిద్రాక్ష లాగా మిగులుతుంది ఈ పరిస్థితిలో విద్య వైద్యంతో పాటు సకల వర్గాల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని యువజన విద్యార్థి సంఘాలను వారు కోరారు. తక్షణమే విద్య వైద్య రంగాలను ప్రభుత్వ రంగాలలో కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కళ్ళేపెల్లి రాకేష్ దినేష్,సమీర్, ఖాసిం, జాన్ వెస్లీతదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఐఎన్‌టియుసి ధర్నా

భూపాలపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త

సింగరేణి గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆదేశానుసారం చేపట్టిన ధర్నా నిరసన కార్యక్రమం భూపాలపల్లి ఏరియాలో విజయవంతమైంది. భూపాలపల్లి ఏరియా ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో గనులు డిపార్ట్మెంట్ల వద్ద నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం ఆయా గనుల మేనేజర్లకు అధికారులకు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేయడం జరిగింది. సింగరేణి కార్మికుల సమస్యల పై గళమెత్తుతూ సింగరేణి వ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసి 2 గనిలో కార్మికులంతా నల్ల బ్యాడ్జిలు ధరించి



నిరసన వ్యక్తం చేసిన తర్వాత గని మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారనీ, గుర్తింపు సంఘం కార్మిక సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని, అందుకే ఐ ఎన్ టి యు సి ఆ బాధ్యతను తీసుకున్నదని అన్నారు. ఇదే స్ఫూర్తితో ఈ నెల 14న జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో కార్మికలోకం పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. మంద సంపత్, నరెడ్ల సంపత్, భరత్, కుమార్, మధిర కొమరయ్య, మండల శ్రీనివాస్, కుసుమ సుధాకర్, బర్ల నారాయణ పాల్గొన్నారు. అదేవిధంగా కేటీకే ఒకటవ గనిలో రఘుపతి రెడ్డి, సమ్మయ్య, గడిపే చక్రపాణి, శ్రీను, శ్రవణ్, సాంబయ్య, కే టి కే 5వ గనిలో జోగబుచ్చయ్య ,గట్టు రాజు సంపత్ రావు, రవి కిరణ్, అశోక్, కేటీకే ఓసిపి త్రీ లో పసునూటి రాజేందర్, ఎండి అలీమ్, సురేష్, బేరి రాజయ్య, వినోద్ కుమార్, మాతంగి రమేష్ , సింగరేణి ఆసుపత్రిలో మద్దినేని శేషారత్నం, సిహెచ్ రమేష్ , ఏ రాజు, మహబూబ్బి, శశి, రామచందర్, సాగర్, సెక్యూరిటీ భాగంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్ యాదవ్, శంకర్ రెడ్డి, బోగ రమేష్, బండి వెంకటేశ్వర్లు, ఆడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలి

భూపాలపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రతి మండలం నుండి ఇద్దరు రిసోర్స్ పర్సన్ లకు స్థానిక చెల్పూర్ ఉన్నత పాఠశాలలో నవభారత్ సాక్షరతా కార్యక్రమము ఉల్లాస్ జిల్లా శిక్షణ కార్యక్రమము యం. రాజేందర్ జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి రాష్ట్ర ఓపెన్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎం సోమి రెడ్డి హాజరై మాట్లాడుతూ ఏ దేశం అయితే పౌరులు మానసికంగా విద్యాపరంగా ఎదుగుతారో ఆ దేశంలోని పౌరులు అభివృద్ధి చెందినట్లు దేశాభివృద్ధి మానవ అభివృద్ధి రెండు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి అక్షరాస్యతను సాధించిన దేశాలు అభివృద్ధి పదములో పయనించగలుగుతున్నాయి అక్షరాస్యతలో వెనుకబడ్డ దేశాలు అభివృద్ధిలో వెనుకబడి ఉండటం మనము గమనిస్తూ ఉన్నాము. అక్షరాస్యత ప్రాథమిక విద్య ప్రతి వ్యక్తి జీవితం లో కీలకం అని సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ఉల్లాస్ కార్యక్రమం ఉపయోగపడుతూ ఉందని అన్నారు.



వయోజనులకు అన్ని రంగాలలో అవసరాలను అభిరుచులను సంతృప్తి పరచేలా వయోజన విద్య ఉపయోగ పడాలని బాల్యం లో పొందలేక పోయిన ప్రాథమిక విద్యకు ప్రత్యామ్నాయంగా అందించేదే వయోజన విద్య అని కేంద్ర ప్రభుత్వం నవ భారత సాక్షరత కార్యక్రమం లో భాగంగా ఈ ప్రోగ్రాం రూపుదిద్దు కుందని శిక్షణ లో నేర్చుకున్న అంశాలని మండల స్థాయిలో ఉన్న మహిళా సంఘాలకు వారిద్వారా చదువు రాని వారికి చదువు నేర్పించాలని తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజ లో నిలపాలని అన్నారు.జిల్లా విద్యాధికారి యం. రాజేందర్ మాట్లాడుతూ మన రాష్ట్ర భాషా సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా వుల్లాస్ భోధనాబ్యాసన సామాగ్రి రూపొందించారని చదువు నేర్చుకున్న వారికి సర్టిఫికెట్ ఇచ్చి ఉన్నత చదువులు కొనసాగేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తానని అన్నారు. సీఎం ఓ కోర్స్ డైరెక్టర్ సామల రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం 5 ముఖ్య లక్షణాలను కలిగి ఉందని అవి ప్రాథమిక అక్షరాస్యత, కీలకమైన జీవన నైపుణ్యాలు, వృత్తి విద్యా నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, నిరంతర విద్య మన జిల్లాలో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి సంపూర్ణ అక్షరాస్యతగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కి చెందిన అడ్మిషన్స్ గోడ పత్రికను ఆవిష్కరించారు. వయోజన విద్య లైజనింగ్ అధికారి వేణుగోపాల్ చెల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ జిల్లా రిసోర్స్ పర్సన్స్ అనిల్ కుమార్ చల్లా కిషన్ రెడ్డి ఆయా మండలాల రిసోర్స్ పర్సన్స్ కుసునపు కిరణ్ కుమార్, కామిడి సతీష్ రెడ్డి, కొండ పర్తి హరి ప్రసాద్, అర్జున్, పెండెం మధుసూదన్, తిరుపతి, కుమార్ స్వామి, రామ్ ధన్, ప్రతాప్, కిరణ్ కుమార్, రాజేందర్, భీమన్న, ఆనంద్, హిమ బిందు పాల్గొన్నారు.

# సింగరేణిలో జీరో ప్రమాదాలే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలి

**భూపాలపల్లి ఏరియాలో 18వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశం**

**డైరెక్టర్ ఆపరేషన్ ఎల్వి సూర్యనారాయణ**

భూపాలపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త

సింగరేణి సంస్థలో జీరో ప్రమాదాలనే లక్ష యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని ( డైరెక్టర్ ఆపరేషన్) ఎల్వి. సూర్యనారాయణ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో గురువారం 18వ రక్షణ త్రై పాక్షి క సమావేశం డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్వి సూర్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది అని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి గారు తెలియజేశారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి గని ప్రమాదాల్లో మరణించిన వారికి మోనం పాటించారు. రక్షణ గురించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏరియా



సేఫ్టీ అధికారి జి ఎల్ ప్రసాద్ గత 17వ రక్షణ సమావేశ మినట్స్ పై మరియు ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ మరియు అన్ని గనుల మేనేజర్లు రక్షణ అధికారులు గనులలో జరుగుతున్న రక్షణ చర్యల గురించి చర్చించారు. రక్షణ విషయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు వారికి సూచించారు. అనంతరం డి.ఎం.ఎస్. డి.డి.ఎం.ఎస్ లు మాట్లాడుతూ తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి లక్ష యంతో కూడిన ఉత్పత్తి చేయాలని అందుకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. భూగర్భ గనులలో వివిధ విభాగాల లో సీనియర్ ఉద్యోగులు కొత్త ఉద్యోగులకు మేలుకోలు నేర్పించాలని డైరెక్టర్ ఆపరేషన్ ఎల్వి సూర్యనారాయణ అన్నారు. సింగరేణి లో జీరో ప్రమాదాలే లక్ష యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఎస్ ఉమేష్ మధుకర్ సావర్కర్, డి ఎం ఎస్, ఎస్. ఆనంద్ వెల్, డిడి ఎంఎస్, సనత్ కుమార్, డిడి ఎమ్మెస్ కమలేష్ కుమార్ వర్మ, సిహెచ్ శ్రీనివాస్ జి ఎం సేఫ్టీ కార్పొరేట్, ఏ రాజేశ్వర్ రెడ్డి జిఎం భూపాలపల్లి, ఎస్ మధుసూదన్ జిఎం సేఫ్టీ ఆర్ జి రీజియన్, కే శ్రీనివాస్ రెడ్డి జిఎం రెస్క్యూ, వన్ గ్రూప్ ఏజెంట్, మాటూరి రవీందర్, ఓసి టు పి ఓ, శ్యాంసుందర్, ఓసి త్రీ పిఓ, బిక్షమయ్య జిఎల్ ప్రసాద్ ఏరియా సేఫ్టీ అధికారి, ఏం రమేష్ ఏఐటీయూసీ, బ్రాంచ్ సెక్రెటరీ, బి మధుకర్ రెడ్డి ఐ ఎన్ టి సి, వైస్ ప్రెసిడెంట్, కల్తీ రమేష్ ఇతర ఉన్నత అధికారులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ,యూనియన్ ప్రతినిధులు సంక్షేమ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మెరుగైన విద్యా బోధన చేపట్టాలి

భూపాలపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాలకు చెందిన మండల విద్యాశాఖ అధికారి లతో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమిరెడ్డి డిప్యూటీ డైరెక్టర్ ఓపెన్ స్కూల్ హైదరాబాద్ స్పెషల్ ఆఫీసర్ జయశంకర్ భూపాలపల్లి హాజరై భవిత కేంద్రాల్లో గల నమోదు యు డైస్ అప్డేషను పాఠశాలలలో పారిశుద్ధ్యము, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమ నిర్వహణ ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా విద్యార్థుల హాజరు నమోదు తరగతి గదిలో బోధన అభ్యాసన ప్రక్రియ ద్వారా అభ్యసన సామర్థ్యాల పెంపుదల, మధ్యాహ్న భోజన పథకము అమలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించుట తెలంగాణ అచీవర్స్ 2026 తదితర అంశాలపై వారు సమీక్షను నిర్వహించారు. ప్రభుత్వము విద్యార్థులకు అందిస్తున్నటువంటి అన్ని పథకాలను సద్వినియోగపరిచి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్ మణ్ ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్ స్టాటస్టికల్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మోర్చా ఆధ్వర్యంలో రక్షాబంధన్

భూపాలపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త



నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అంటూ రా ఖీ లు కట్టిన మహిళా మోర్చా నాయకులు ఈరోజు భూపాల్ పల్లి జయశంకర్ జిల్లా పోలీస్ స్టేషన్లో మహిళా మోర్చా నాయకులు సత్యవతి, బూర పద్మ, హైమావతి, శ్రావణి లు పోలీస్ శాఖ అధికారులకు సోదరీ సోదరులకు రాఖీ కట్టి మీరు మాకు రక్ష మీకు మేము రక్ష మనం దేశానికి రక్ష అంటూ ప్రతి ఒక్కరికి రాఖీలు కట్టి స్వీట్స్ పంచి రక్షాబంధన్ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు దొంగల రాజేందర్, తుమ్మేటి రామ్ రెడ్డి, కోరే సుధాకర్, మాచర్ల రఘు, చెక్క శంకర్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్‌ఎస్‌వి ఆధ్వర్యంలో రక్షాబంధన్

భూపాలపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భూపాలపల్లి నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర వెంకటరమణారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు బి.ఆర్.ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు కొల్లోజు దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది అక్క తమ్ముళ్ల మధ్య అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న బంధాన్ని మరింత పెంపొందించేలా ఈ రక్షాబంధన్ తయారు చేస్తుందని అన్నారు. గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్ పటేల్, రాకేష్, తిరుపతి అలాగే బి ఆర్ ఎస్ వి నాయకులు ఆకుదారి మనోహర్, బానోదు మహేశ్వర్, పాల్గొన్నారు.

# శహభాష్ కమలాకర్

## -అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




చిన్నగూడూరు,ఆగస్టు7,(ప్రభాతవార్త): ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్‌కై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహాధర్నా చేపట్టారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు, బిసి నాయకుడు గునిగంటి కమలాకర్ హస్తినాకు వెళ్లారు. ఈ సందర్భంగా ధర్నాలో చురుకుగా పాల్గొన్న కమలాకర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని తన నివాసానికి పిలిపించుకొని ప్రత్యేకంగా అభినందించారు. మహబూబాబాద్ జిల్లా నుండి ముఖ్యపాత్ర పోషించినందున బిసిల పట్ల నాయకత్వం వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమలాకర్‌కు సూచించినట్లు తెలిపారు. డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని బిసిలందరిని ఐక్యం చేసి జిల్లా తరుపున రాహుల్‌గాంధీని ప్రధానిని చేసే వరకు నిర్విరామంగా శ్రమించాలని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ రెండుపార్టీలు ఏకమై 42శాతం బిసి రిజర్వేషన్ రాకుండా చేస్తున్నాయని ఆరోపించారు. ఈ రెండు పార్టీలకు బుద్ది చెప్పే విధంగా బిసిలందరం ఏకమై రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసి బిసిలకు న్యాయం చేసే విధంగా ప్రతి ఒక్కరు కాంగ్రెస్‌పార్టీకి అండగా నిలువాలన్నారు. బిజెపి నరేంద్రమోడి మెడలు వంచైనా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని గునిగంటి కమలాకర్ తెలిపారు.




## మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి బిజెపి



బయ్యారం,ఆగస్టు7,(ప్రభాతవార్త): మండలకేంద్రంలో మహాసంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని మండల ఉపాధ్యక్షురాలు నద్దునూరి మంగమ్మ, ఓబిసి మండల అధ్యక్షులు కురియాల చంద్రయ్యలు గురువారం నిర్వహించారు. ప్రతి ఇంటికి పోలింగ్‌బూత్ అధ్యక్షునితో కలిసి డోర్‌స్టిక్కర్స్, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, రైతుల సంక్షేమం కేంద్రప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పనులను సప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు కొత్త పెన్షన్‌లు ఎప్పుడు

### -పెన్షన్‌లకై కోసం వికలాంగులు, వృద్ధుల నిరీక్షణ




బయ్యారం,ఆగస్టు7,(ప్రభాతవార్త): మండలంలో కొత్త పెన్షన్‌ల కోసం అర్హులకు ఎదురుచూపులు తప్పడంలేదని కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో విడుదల చేసిన మెనిఫెస్టోలో రూ.వృద్దులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు పెంచుతామని హామి ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18నెలలు దాటినా కొత్త పెన్షన్‌లు అమలు చేయడంలేదన్నారు. ప్రభుత్వ కార్యాల యాల్లో పెన్షన్ ధరఖాస్తులు కుప్పలు తెప్పలుగా పెరుకపోయాయన్నారు. ఇప్పటికే వైద్యశాఖ అధికారులు పదుల సంఖ్యలో సదరం క్యాంపులు నిర్వహించి సర్టిఫికేట్లు మంజూరు చేశారని వారందరూ కొత్త పెన్షన్‌ల అందక తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హత కలిగిన వారందరికి కొత్త పెన్షన్‌లు మంజూరు చేయాలని బిజెపి మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆగస్టు మాసంలో వేపచెట్లకు వేపకాయల దర్శనం

### -ప్రకృతిలో మార్పుకు నిదర్శనమా

బయ్యారం,ఆగస్టు7,(ప్రభాతవార్త): వాతావరణంలో మార్పులు మొదలైయ్యాయా ఏమిటీ వింతకాలం కాలం మరుతున్నట్లు సంకేతాలు కనపడుతున్నాయి. వివరాల్లోకి వెళితె.. ఏప్రిల్, మే మాసంలో గ్రీష్మ ఋతువు ఆరంభ దశలో వేపచెట్టు పూతపూసి నూతన సంవత్సర ఉగాది పండుగ తెలుగు నెలలు నూతన సంవత్సరం వస్తుంది. నూతన సంవత్సరం సందర్భంగా చింతపులుసులో వేపపూతతో, బెల్లం, మిరియాలు, మామిడికాయలు ముక్కలుగా చేసి ఉగాది పచ్చడిని ఆస్వాదిస్తాం. వేపచెట్టు జూన్, జూలై మాసం నాటికి పండు పండి నేల రాలిపోతాయి. ఆగస్టు మాసం వచ్చినా వేపకాయలు పచ్చిగానే ఉండి దొరపడుకు రాలేదు. ఆగస్టు మాసంలో పచ్చికాయలు రాలిపోవడం చూసి పలువురు ఏమిటి ఈ వింత అని ఆశ్చర్యంగా గ్రామ పెద్దలు చర్చించుకుంటున్నారు. వేపకాయల పండ్లు పండి రాలిపోయిన తర్వాత వాటిని సేకరించి పిండిగా చేసి దానిని పంటపొలాల్లో ఎరువుగా వాడుకుంటారు. కాలంలో మార్పులకు ఇదో నిదర్శనమా అనే సంకేతాలు వినబడుతూన్నయి. ప్రకృతిలో పెను మార్పులు అప్పుడప్పుడు జరుగుతుంటాయి. ఇది అదేనేమోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాబోయే రోజుల్లో ప్రకృతిలో ఏమేమి వింతలు చూడాలో మందు వేసవిలో వర్షాలు రావడం, వర్షాలు వచ్చే సీజన్‌లో ఎండలు రావడం ప్రకృతిలో ఎండ తీవ్రతకు జీవవైవిధ్యంలో మార్పులు సంభవించే అవకాశాలు ఇంకా ఎక్కువ దూరంలో లేవని తెలుస్తుంది. ఏది ఏమైనా వర్షాకాలంలో వేపకాయలు ఉండడం చూసి ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## గడువులోగా రెవెన్యూ సదస్సుల ధరకాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు

### -చిన్నగూడూరు తహశీల్దారు సంపత్‌కుమార్



చిన్నగూడూరు,ఆగస్టు7,(ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూసమస్యల పరిష్కారంకై ఏర్పాటు చేసిన గ్రామ రెవెన్యూ సదస్సులో వచ్చి ధరకాస్తులను గడువులోగా పూర్తిచేయనున్నట్లు తహశీల్దారు సంపత్‌కుమార్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ మండలంలో మొత్తం 697ధరకాస్తులకు గాను 696ధరఖాస్తుల్లో ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, కేవలం ఒకటి మాత్రమే పెండింగ్‌లో ఉందన్నారు. వచ్చిన ధరఖాస్తులకు సంబందించిన వారికి నోటీసులు కూడా జారీ చేయడం జరిగిందన్నారు. ఇందులో 271సాదా బైనామా ధరఖాస్తులు కాగా 121అసైండ్ భూముల ధరఖాస్తులు ఉన్నాయని ఇంకా 29చేయాల్సి ఉందన్నారు. చిన్నగూడూరులో 194ధరఖాస్తులు రాగా, ఉగ్గంపల్లిలో 55, జయ్యారంలో 239, విస్సంపల్లిలో 59, గుండంరాజుపల్లిలో 149 ధరఖాస్తులను గురువారం వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా మొత్తం ధరఖాస్తులను పూర్తిచేస్తామని తహశీల్దారు తెలిపారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం

### -డాక్టర్ సారంగం



మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త): తల్లిపాలే బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కారమని మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్‌ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్ ఆదేశానుసారం తల్లిపాల వారోత్సవాలో భాగంగా గురువారం పట్టణంలోని పద్మశాలిభవన్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో డాక్టర్ సారంగం మాట్లాడుతూ తల్లిపాలు అమృతం లాంటివని, బిడ్డ జన్మించగానే తల్లిపాలు పట్టించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు, ఆసుపత్రులలో మాతాశిశు ఆరోగ్య శిబిరాలు, ఏడబ్ల్యూడబ్ల్యూ, ఏఎన్ఎంల ద్వారా ఇంటింటి ప్రచారం తల్లులకు పాఠశాలలు, కమ్యూనిటి సెంటర్లలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, తల్లిపాలు శిశువుకు మొదటి వ్యాక్సిన్ లాంటివన్నారు. ఇవి శిశువును వివిధ వ్యాదుల నుండి రక్షిస్తాయని, మాతృత్వాన్ని కలిగి ఉన్న ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తొడ్పడాలన్నారు. నర్సింగ్ కాలేజి ప్రిన్సిపల్ లీలా, హెల్త్‌ఎడ్యుకేటర్ రాజు, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డాక్టర్ మౌనిక, శ్రీనివాస్, సూపర్‌వైజర్ పుష్పలీల, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకై కృషిచేయాలి

చిన్నగూడూరు,ఆగస్టు7,(ప్రభాతవార్త): నులిపురుగుల నివారణకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. ఈ నెల 11న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. నులిపురుగుల నివారణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. 1నుండి 19సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. తహశీల్దారు సంపత్‌కుమార్, ఎంపిడివో యాకయ్య, వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి ధర్నాలో సీఎం రేవంత్‌ను కలసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



బయ్యారం,ఆగస్టు7,(ప్రభాతవార్త): బిసి రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మూడు రోజుల ధర్నా చేపట్టి రాష్ట్రపతికి వినతిపత్రం ఇచ్చేందుకు ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని బిసి సామాజిక వర్గాల భవిష్యత్తు కొరకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సంబందిత బిల్లును రాష్ట్రపతిని కోరుతున్నామన్నారు. బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించే వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని బిజెపి పట్టించుకోవడం లేదని, బీసీ రిజర్వేషన్లకు బిజెపి పార్టీ వ్యతిరేకమనే విషయం అర్థమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## గణేష్ యువసేన స్వచ్ఛంద సేవానిధి ఆర్థిక సాయం



గార్ల,ఆగస్టు7,(ప్రభాతవార్త): మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన పలిమెల ఋశేశ్వరి పెద్ద కుమారుడు ఐఐటి మద్రాస్‌లో సీటు సాదించాడు. వారు హాస్టల్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతుండడం, ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున విద్యార్థిని ప్రొత్సహించాలనే సంకల్పంతో గణేష్ యువసేన స్వచ్ఛంద సేవా నిధి నుండి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. కత్తి బాలరాజు, కోట ఉత్తరయ్య, కమల్‌కుమార్, అగర్వాల్, గౌరవ్ అగర్వాల్, నాగరాజు, రాకేష్, కట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు కష్టం వస్తే కంటికి రెప్పలు కాపాడుకుంటా

### మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్

నరసింహులపేట... ఆగష్టు.. ప్రభాతవార్త7



డోర్నకల్ నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా వారికి అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మండలంలోని పకీరతండకు చిన్న గూడూరు మండలం టిఆర్ఎస్ నాయకులు దారాసింగ్ తల్లి లక్షి ్మ ఇటీవల మృతి చెందడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న పదవిలో ఉన్నా లేకపోయినా డోర్నకల్ నియోజకవర్గంలోని నిత్యం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని ఆయన అన్నారు ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రవికుమార్ నాయకులు యాకన్న శీను సురేష్ చంద్రశేఖర్ చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్

నరసింహుల పేట... ఆగష్టు 7 ప్రభాత వార్త...



రాఖీ వేడుకల సందర్భంగా ముందస్తుగా నర్సింహులపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గురువారం రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ పండుగను ఘనంగా నిర్వహించారు. స్వయంసేవక్ నాయకులు కుమారస్వామి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సతీష్ మున్నా గౌడ్ శ్రీకాంత్ స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే చిన్నపిల్లలకు శ్రేష్టకరం

### ఉమ్మడి మండల వైద్యాధికారి డాక్టర్ రమ్య

నరసింహుల పేట.. ఆగష్టు 7 ప్రభాతవార్త..



తల్లిపాలే చిన్నపిల్లలకు సేష్టికరం అని నరసింహుల పేట దంతాలపల్లి ఉమ్మడి మండలాల వైద్యాధికారి డాక్టర్ రమ్య అన్నారు గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేసిన తల్లిపాల వార ఉత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణులు బాలింతలు చిన్నారుల సంక్షేమం కోసం పౌష్టికాహారం అందించడం జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో అంగనవాడి సిబ్బంది సమ్మెట లలిత వేముల శ్రావణి సమ్మెట సరోజన సువాసిని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

నరసింహుల పేట... జూలై 7 ప్రభాతవార్త



ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ ఏఈ హేమ గృహ లబ్ధిదారులకు సూచించారు గురువారం నర్సింహులపేట మండల కేంద్రంలోని మంజూరైన గృహ నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని ప్రతి లబ్ధిదారులకి దశలవారీగా డబ్బులు వేయడం జరుగుతుందని ఆమె అన్నారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు కారోబార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివాలయంలో వరలక్ష్మి పూజలు

నర్సింహులపేట... జూలై ప్రభాతవార్త 7..

నేడు మండల కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వరి నవగ్రహ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకొని సామూహిక వరలక్షి ్మ వ్రతాలు నిర్వహించడం జరుగుతున్నాయి ఆలయ ప్రధాన అర్చకులు దేవేందర్ శర్మ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్షి ్మ వ్రతాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ తోనే పేదలకు న్యాయం

### జిల్లా ప్రచార కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్



ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగష్టు 7

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్ అన్నారు గురువారం మండల కేంద్రంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఒక్క పేదవాడికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్ది కాలంలోనే అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు ఇనుగుర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతలో భాగంగా 85 మందికి మంజూరు కాగా బుధవారం 13 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ అయిందని తెలిపారు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ఓర్వలేక ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లుతున్నాయని ఆరోపించాడు ఇప్పటికైనా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శించడం మానేయాలని కాంగ్రెస్ సత్తా ఏమిటో స్థానిక సంస్థల ఎలక్షన్ లో చూపిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు చిన్నాల కట్టయ్య, కదిరే జగన్,దాసరి ప్రకాష్,కొయ్యడి యాకాంతం,గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్,మామిడి జనార్ధన్, రావుల మల్లేశం,శ్రీనివాసరెడ్డి,చందు,దేవులపల్లి వెంకన్న, రాము సలీం,వల్లంల మురళి,బైరు వేను, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సెక్యూరిటి గార్డులకు కనీస వేతనం పెంచాలి

### -సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగష్టు7,ప్రభాతవార్త:

వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులను సీల్డ్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మార్కెట్‌లో వెంకటనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌లో పేరుకే సెక్యూరిటీ గార్డులని వారితో వేలంపాటలు నిర్వహించడం, క్లరికల్ పనులు చేయించడం, చెక్‌పోస్టుల్లో రవాణా వాహనాలను ఆపి తనిఖీలు చేయించడం, ఆన్‌లైన్‌లో రశీదులు జారీ చేయడం, మార్కెట్ ఫీజు వసూలు లాంటివి అప్పగిస్తున్నారని అన్నారు. సెక్యూరిటిలకు ఏజెన్సీల ద్వారానే కాకుండా మార్కెట్ కమిటీల ద్వారానే ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 61ఏళ్లు దాటిని సెక్యూరిటి గార్డులకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.5లక్షలు ఇవ్వాలని, సమస్యల సాదనకై ఈ నెల 20న హైద్రాబాద్‌లో జాతీయ సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 18న జిల్లా వ్యవసాయ మార్కెట్‌లో జరిగే యూనియన్ జిల్లా మహాసభలో సెక్యూరిటి గార్డులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కుమ్మరికుంట్ల నాగన్న, రాములు, జనార్ధన్, వీరన్న, సరోజ, లక్ష్మి, యాకన్న తదితరులు పాల్గొన్నారు.






## మండలంలో ఆకస్మికంగా పర్యటించిన జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఎంపీడీవో,తహసిల్దార్,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగష్టు 7

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీడీవో,తహసిల్దార్ కార్యాలయాం,ఫర్టిలైజర్ షాప్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధానంగా హెల్త్, ఎడ్యుకేషన్,న్యూట్రిషన్, సానిటేషన్,రైతులకు సంబంధించి ఎరువుల నాణ్యత,ప్రజలకు సత్వరమైన సేవలు పై ప్రత్యేక దృష్టి పెట్టి పారదర్శకంగా కార్యకలాపాల నిర్వహణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన విధులను క్రమం తప్పకుండా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అవసరమున్న చోట వైద్య శిబిరాలు నిర్వహించాలని ఇన్ పేషెంట్,ఔట్ పేషెంట్లకు అందుబాటులో వైద్యులు ఉండాలని ప్రతి ఒక్కరి ఆరోగ్య నివేదికలు సిద్ధం చేయాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఎంపీడీవో,తాసిల్దార్ కార్యాలయాల ను తనిఖీ చేసి భూభారతి పై నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్లు, పౌరులకు అందే సేవలో ఎలాంటి నిరక్ష ్యం వహించకూడదని ఆదేశించారు మండల కేంద్రంలోని కిషన్ నాయక్ అగ్రి మాల్ సీడ్స్, స్టాక్,తనిఖీ చేసి రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు,మందులు,ఫర్టిలైజర్స్ తదితర స్టాకును పరిశీలించి అందుబాటులో ఉంచాలని నాణ్యమైన విత్తనాలను అందించాలని, రైతు వివరాలు సేకరించి ఆన్లైన్ ద్వారా మాత్రమే ఫర్టిలైజర్స్ ను అమ్మకాలు జరపాలని సూచించారు,జిల్లాలో డిమాండ్ కనుగుణంగా రైతులకు కావలసిన యూరియా,డిఏపి, తదితర ఫర్టిలైజర్స్ అందుబాటులో ఉన్నాయని రైతుల వివరాల ద్వారా ఇప్పటికే సిద్ధంగా ఉంచడం జరిగిందని అన్నారు అనంతరం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ల పై దృష్టి పెట్టిందని అందుకు అనుగుణంగా వసతి గృహంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నాణ్యమైన రుచికరమైన వేడి వేడి ఆహారాన్ని పిల్లలకు అందించాలనిభోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ భోజనాన్ని వడ్డించాలని సూచించారు పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థినిల యొక్క ఆరోగ్య, మానసిక స్థితిగతులను పరిశీలిస్తూ అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కలెక్టర్ వెంట తాసిల్దార్ తరంగిణి, ఎంపీడీవో హరి ప్రసాద్, గురుకుల ప్రిన్సిపాల్ జయశ్రీ,సంబంధిత అధికారులు ఉన్నారు.

## సోషల్ ఆడిట్ సమావేశంలో పాల్గొన్న ఏఎంసీ ఛైర్ఫర్సన్

కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ సమావేశానికి కాటారం మార్కెట్ కమిటీ ఛైర్ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య హాజరయ్యారు. మార్కెట్ కమిటీ ఛైర్ఫర్సన్‌గా పదవి బాధ్యతలు చేపట్టాక మొదటి సారి సమావేశానికి హాజరవడంతో మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందితో పాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి పూలేబోకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు ఎన్ఆర్ఇజిఎస్ మెంబర్ దండు రమేష్, అధికారులు, మండల పరిషత్, ఉపాధి హామీ సబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు ప్రయత్నం

## గూడూరు సిహెచ్‌సిని సందర్శించిన డిసిహెచ్ఓ

*గూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త*

గూడూరు సామాజిక ఆరోగ్యకేంద్రం (సిహెచ్‌సి)లో డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేపట్టనున్నట్లు డిసిహెచ్ఓ చింత రమేష్ వెల్లడించారు. డిసిహెచ్ఓగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా గురువారం స్థానిక సిహెచ్‌సిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఇన్ పేషెంట్ విభాగానికి వెళ్లి రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ నిర్వహణ, ఇన్‌పేషంట్స్‌కు ప్రతి నిత్యం అందించే డైట్ గురించి వివరాలు తెలుసుకున్నారు. వేడిగా పరిశుభ్రంగా ఉన్న ఆహారాన్ని మాత్రమే అందించాలని ఆదేశించారు. ప్రతి గురువారం అయోధ్యాపురం, తీగలవేణి, గంగారం, కొత్తగూడ, కోమట్లగూడెం పిహెచ్‌సిల పరిధి గ్రామాల నుండి వచ్చిన గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహిస్తున్న క్రమంలో ఆరోజు ఆసుపత్రికి విచ్చేసిన గర్భిణీ స్త్రీలతో కూడా డిసిహెచ్ఓ మాట్లాడారు. వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పోషకాహార ఆవశ్యకత గురించి, ప్రసవం తర్వాత తల్లి పాల ప్రాధాన్యత గురించి వారికి వివరించారు. అనంతరం వైద్యులతో సమావేశం ఏర్పాటు చేసి ఆసుపత్రి నిర్వహణ తీరుపై సమీక్షించారు. వైద్యులకు పలు సూచనలు జారీ చేసారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ వీరన్న ఆసుపత్రి సమస్యల గురించి డిసిహెచ్ఓకు మెమోరాండం అందజేసారు. ఆసుపత్రి స్థాయి, అవసరాలను బట్టి మరో ముగ్గురు డిసిఎస్‌లు, ఏడుగురు సిఎఎస్‌లు, ఐదుగురు స్టాఫ్ నర్సులు, ఒక మిడ్‌వైఫ్, ఒక రేడియోగ్రాఫర్, ఒక



పిహెచ్ గ్రేడ్-2, ఒక డ్రైవర్‌తో పాటు మరో ముగ్గురు సిబ్బందిని మంజూరు చేయాలని, ఈ ఖాళీల వల్ల ఆసుపత్రి సక్రమ నిర్వహణకు ఇబ్బంది ఏర్పడుతున్నదని తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సానిటేషన్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి మూడు మాసాల బకాయి వేతనాలు ఇప్పించాలని సిబ్బంది విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా డిసిహెచ్ఓ విలేకరులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యుల సర్దుబాటు, సిబ్బంది ఏర్పాటుకు సాధ్యమైనంత మేర చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రి సక్రమ నిర్వహణకు ప్రయత్నిస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నులిపురుగు నివారణ కార్యక్రమానికి సహకరించాలి

*గూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త*

మండలంలో ఈనెల 11న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం చేయడానికి లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు సహకరించాలని అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల టాస్క్ ఫోర్స్ సమావేశంలో వారు మాట్లాడారు. నులిపురుగు నివారణ దినోత్సవం రోజు విద్యాసంస్థలలో చదివే ప్రతి విద్యార్థికి అల్బెండజోల్ మాత్రలు వేడయం జరుగుతుందని, ఆరోజు మిగిలిపోయిన వారికి ఈనెల 18న ఆ మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామాలలో పారిశుద్య చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని గ్రామాలలో మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని,



పాడుబడ్డ బావులను పూడ్పించాలని, ఓహెచ్‌ఎస్‌ఆర్‌ల క్లోరినేషన్ చెపట్టాలని, ప్రధానంగా దోమల నివారణకు అవసరమైన చర్యలన్నింటినీ చేపట్టాలని కోరారు. గ్రామాలలో నిర్వహించే ప్రత్యేక వైద్యశిబిరాల్లో అన్ని శాఖల వారు పాల్గొని సహకరించాలని కోరారు. ముక్తిభారత్ కార్యక్రమం కింద ఈనెల 8 నుండి గ్రామాలలో శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఇంచార్జి ఎంపిడిఓ సత్యనారాయణ, ఎమ్మీఓ రవికుమార్, పిహెచ్‌సిల సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట

*రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు*

_ సెక్షన్‌లోని పెరికేడు గ్రామంలో డిఇ టెక్నికల్ ఆనందమ్, డిఇ ఆపరేషన్ బిక్షపతి, ఎడిఇ నటరాజ్, ఎఇ రవళి, సబ్ ఇంజనీర్ విక్రమ్, ఇతర విద్యుత్ సిబ్బంది మరియు రైతులతో కలిసి నిర్వహించిన పోలం బాట కార్యక్రమంలో పాల్గొన్నారుఈ పోలం బాట కార్యక్రమంలో వినియోగదారులకు భద్రత గురించి అవగాహన కల్పించారు మరియు పెరికేడు గ్రామంలోని ఠీఠీ9, 63రేజుతి ట్రాన్స్‌ఫార్మర్‌లో 6 ప్రమాదకరమైన ప్రదేశాలను సరిదిద్దారుఈ కార్యక్రమంలో భాగంగా కింది ప్రమాదకరమైన ప్రదేశాలను సరిదిద్దారు1) లూజ్ లైన్‌లో 3 మిడిల్ పోల్స్ ఏర్పాటు చేశారు2) 2 నం కొత్త సిఐ ఎర్త్ పైపులు ఏర్పాటు చేశారు3) తితీ స్విచ్ మరియు దీగిళి స్ట్రక్చర్ సరిదిద్దారు4) 5 లూజ్ స్పాన్‌లను సరిదిద్దారు6) 8 నం దిశిజుది స్పేసర్‌లను లూజ్ లైన్‌లలో ఏర్పాటు చేశారు.

## స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా అభివృద్ధి పనులు

*రాయపర్తి ప్రభాతవార్త*

ఆగస్టు 7స్వచ్ఛ భారత్ మిషన్ పథకం ద్వారా అంగడి ఆవరణంలో టాయిలెట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అధికారులు టి నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛభారత్ మిషన్ వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ రాయపర్తి ఇన్చార్జ్ అధికారి తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్, స్థానిక పంచాయతీ సెక్రెటరీ వినోద్ కుమార్ ఇజిఎస్ ఏపీవో, మచ్చ రమేష్ గారి బిక్షపతి, సోడెపు శ్రీనివాస్, పీరని ప్రవీణ్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కే డి సి లో హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఆగస్టు 7*



:స్థానిక కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నాడు కెపాసిటి బిల్డింగ్ ప్రోగ్రామ్లో భాగంగా కళాశాల హిల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్యముపై నిర్వహించబడిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చే సిన నేచురోపతి ఫిజీషియన్ డాక్టర్ దిడ్డ అమృతవల్లి గారు ముఖ్య ప్రసంగం చేస్తూ మంచి ఆహారపు అలవాట్లు, యోగాసనాలు, ప్రాణయమము నిత్యము పాటిస్తూ సమతుల ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చుని విద్యార్థినీ విద్యార్థులందరికి అవగాహన కలిగించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యమని వివరిస్తూ ఆరోగ్యంగా ఉంటేనే దేశ ఆర్థిక, సామాజిక తదితర అన్ని రంగాలలో అభివృద్ది సాధించగలమని ఉద్బోదించారు

## ప్రతి పాఠశాలలో ప్రయోగ శాలలను నిర్వహించాలి.

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 7*

హన్మకొండ జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు అనేక సందర్భాలలో ప్రయోగాత్మక బోధన పట్ల శిక్షణలు ఇస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకొని తమ తమ పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర, గణిత ప్రయోగశాలలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మకతను పెంపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి వాసంతి పిలుపునిచ్చారు. . ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండే పాఠశాలల నిర్వహణలో నాణ్యత విద్యార్థుల విద్యాభివృద్ధిలో గుణాత్మకత సాధించడం కోసం మోలిక వసతుల కల్పనతో పాటు ప్రభుత్వం ఉపాధ్యాయులకు శిక్షణలను కూడా ఇవ్వడం జరిగిందని, వాటితో పాటుగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రత్యేకంగా జిల్లాలో ఇటువంటి విజ్ఞాన శాస్త్ర పాఠ్యప్రణాళికకు సంబంధించిన ప్రయోగాలను సులభంగా నిర్వహించి సామాన్య శాస్త్ర దిగ్విషయాలను విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపినప్పుడే ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం ఏర్పడుతుందని అన్నారు

## ఊరి సమస్యలు తెలుపండి పరిష్కరిస్తా

*కొత్తగూడ ఆగస్టు 07 ప్రభాతవార్త*



మండలంలో ఉన్న 24 గ్రామ పంచాయితీలో ఊరి సమస్యలు ఏవైనా ఉంటే సమాచారం ఇవ్వాలని ఎస్ఐ రాజ్ కుమార్ అన్నారు. గత రెండు రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన ఎస్సై గురువారం మండలంలోని గ్రామప ంచాయతీలలో వున్న గ్రామాలన పర్యటిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ, శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి విఘాతం కలిగించిన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.పోగుళ్లపల్లి పీ ఏ సీ ఎస్ లో యూరియా కోసం వచ్చిన రైతులతో మాట్లాడి సమస్య తెలుసుకొని ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సైబర్ నేరాలు, వాట్సాప్ గ్రూపులల్లో ఎవరిని కించే పరిచే విధంగా ఉన్నా, నిషేధిత అంబర్ గుట్కా గుడంబాలపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. మీకేమైనా సమస్యలు ఉంటే నేరుగా నన్ను సంప్రదించవచ్చని, సమస్యలకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటానని గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చారు.

## ఢిల్లీలో ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాఖీ కట్టిన మంత్రి సీత

*కొత్తగూడ ఆగస్టు 07 ప్రభాతవార్త*

అధికారిక సమావేశాల నిమి త్తంగా ఢిల్లీలో ఉన్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, రాఖీ పౌర్ణమి సందర్భంగా ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గం నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోదరభావంతో రాఖీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా, నాయకులకు స్వయంగా రాఖీ కట్టి, వారిని ఆశీర్వదించి, సోదర సోదరిమణుల మద్య బంధాన్ని ప్రతిబింబించేలా ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రం కోసం అనేక బాధ్యతలు నిర్వహిస్తున్న సీతక్క, వ్యక్తిగతంగా సోదరులపై చూపుతున్న ప్రేమను ఈ సందర్భంగా అందరికీ తెలియజేశారు. రాఖీ కేవలం ఓ పండుగ మాత్రమే కాదు. ఇది కుటుంబ బంధాలను, నమ్మకాన్ని, పరస్పర బాధ్యతను గుర్తు చేసే ప్రత్యేకమైన రోజు. అందుకే ముందుగానే నా ప్రాంత నాయకులకు రాఖీలు కట్టడం జరిగింది అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న నాయకులు సీతక్క ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ, గంగారం బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, కొత్తగూడ క్లస్టర్ బిట్ల శ్రీను, వల్లపు రంజిత్ ఉన్నారు చీ

## గూడూరులో బిజెపి మహా సంపర్క్ అభియాన్

*గూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి గురువారం గూడూరు మండల కేంద్రంలో బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిజెపి మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలో 'ఇంటింటికి బిజెపి-ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షులు' కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపి సీతారాంనాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొనగా బిజెపి శ్రేణులు గడపగడపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. చిరు వ్యాపారులను, ఆటో డ్రైవర్లతో మాట్లాడి అభివృద్ధి పనుల గురించి తెలిపారు. సదరు కరపత్రాలను పంపిణి చేసారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపికి మద్దతు తెలిపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం మాతృ వియోగానికి గురైన స్థానిక పాత్రికేయుడు కోరె పాపయ్యను కలిసి పరామర్శించారు. మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లుతో పాటు నాయకులు చెల్పూరి వెంకన్న, గుగులోతు రాంబాబు, మేర్గు మల్లయ్య, మెరెడ్డి సురేందర్, సోము, బత్తుల లక్ష్మణ్, వాంకుడోతు మోతీలాల్, పడాల నాగరాజు, ఎలగం రవి, చెల్పూరు శ్రీశైలం, అనిల్, చెల్పూరి రాజు, శ్రీనివాస్, బూత్ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.చీ

## పిఆర్టీయు కార్యదర్శిగా అశోక్

*గూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త*

పిఆర్‌టియు టిఎస్ మండలశాఖ కార్యదర్శిగా మాదారపు అశోక్‌ను నియమించినట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎస్ రవిచంద్ర తెలిపారు. మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఆయనను మండల కార్యదర్శిగా నియమిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు సతీష్‌రెడ్డి ప్రకటించినట్లు తెలిపారు.

# ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి

-రైతులు ఎలాంటి

ఆందోళన పడవద్దు

-జయశంకర్ భూపాలపల్లి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం చెల్పూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో నడుస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా ఎంత ధరకు విక్రయిస్తున్నారో రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టాకు రిజిస్టర్లు, రోజువారీ నిల్వల వివరాలు పరిశీలించి సరైన విధంగా నిర్వహణ జరుగుతుందో లేదో తనిఖీ చేశారు. పట్టాలు లేని రైతులకు ఆదార్ రికార్డు నమోదు చేస్తూ ఎరువులు ఇవ్వాలని సూచించారు. ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన పడొద్దని, అవసరం మేర కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. తదుపరి గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కూడా పరిశీలించిన కలెక్టర్, అందిస్తున్న వైద్య సౌకర్యాలను పరిశీలించారు. ఔషధాల నిల్వలు, రోగులకు ఇచ్చే సేవల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు నాణ్యత పాటించాలని సూచించారు. ఎలాంటి వ్యాధులకు చికిత్స కు వస్తున్నారని వైద్యాధికారి ని అడిగి తెలుసుకున్నారు. జ్వరం ప్రబలిన ప్రాంతంలో వైద్య కేంద్రాలు నిర్వహించాలని, ఇంటింటి సర్వే నిర్వహించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా లాబ్, మందుల గది, జనరల్ వార్డులను పరిశీలించారు. ప్రహరి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, వ్యవసాయ శాఖ ఏఓ ఐలయ్య, వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

## పేలిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బెంబేలెత్తిన ప్రజలు

నర్మెట, ఆగస్టు 7 ప్రభాతవార్త :



జనావాసాల మధ్య ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఒక్కసారిగా పేలి పెద్దశబ్దంతోపాటు పొగలు, మంటలు వ్యాపించడంతో ప్రజలు భయాందోళనతో బెంబెలెత్తి ఒక్కసారిగా ఇళ్లనుంచి బయటకు పరుగెత్తిన సంఘటన నర్మెట మండలం వెల్దండ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామంలోని పశువుల ఆస్పత్రి సమీపంలో ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అధికారుల నిర్లక్ష్యంతో చుట్టూ పిచ్చిమొక్కలు తీగలు అల్లుకొని ఉండడంతో ఒక్కసారిగా ట్రాన్స్‌ఫార్మర్ షార్ట్‌సర్క్యూట్‌తో పెద్దశబ్ధంతో పేలిపోయింది. దీంతో ఒక్కసారిగా భయాందోళనతో బెంబేలెత్తిన ప్రజలు ఇళ్లనుంచి పరుగులు తీశారు. అధికారుల నిర్లక్ష్య వైఖరిపట్ల ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించకపోడంతో ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయిందని, గ్రామంలో ఎలాంటి రక్షణ లేకుండా గృహ సముదాయాల మధ్య ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే తొలగించాలని ప్రజలు అధికారుల తీరుపట్ల ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ఎలాంటిప్రమాదం సంభవించక ముందే ఇళ్ల సముదాయాల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని వారు కోరారు.

## సమాచార హక్కుచట్టంపై అవగాహన

- ప్రజలు కోరిన విధంగా సమాధానం అందించాలి

- రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా.జి.చంద్రశేఖర్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజలు కోరిన విధంగా సమాచార హక్కుచట్టం కింద వారికి సమాధానం అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమంను రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి.చంద్రశేఖర్‌రెడ్డి వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అంతకుముందు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, మొహిసిన పర్వీన్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మేర్లకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా, డి.సి.పి.రాజమహేంద్రనాయక్ అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పూల బోకేలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వన మహోత్సవంను పురస్కరించుకొని మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కోరిన విధంగా సమాచారం అందించాల్సి ఉంటుందన్నారు. ఆర్టిఐ క్రింద ప్రజలు కోరిన సమాచారం అందించుటలో ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పరిచారు. సిబ్బంది ధైర్యంగా ఉండాలని ఆర్టిఐకి భయపడరాదన్నారు. జాప్యం చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని 30రోజు గడువు ఉంటున్నందున ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు. తక్కువ సమాచారం ఉంటే త్వరగా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమాజంలో జవాబుదారీ తనం పెంచేందుకు పారదర్శకతతో పనిచేసే విధంగా సమాచార హక్కు చట్టం రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రిజిస్టర్‌లను నిర్వహించాలన్నారు. అదే విధంగా మూడు నెలలకు ఆరు నెలలకు ఇచ్చే నివేదికలను నిర్ణీత సమయానికి అందజేయాలన్నారు. ప్రజలు అందించిన దరఖాస్తులు సమగ్రంగా చదివి అర్థం చేసుకోవాలని, తెలియని విషయాలను తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యత ఉంది

-జయశంకర్ భూపాలపల్లి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-ఘనంగా జాతీయ

చేనేత దినోత్సవం



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేనేత కార్మిక సంఘాల నాయకులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇది గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికి మూలస్తంభంగా నిలుస్తోందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. స్వాతంత్ర్య సముపార్జనలో చేనేత రంగం ఒక సాధనంగా నిలిచిందని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చినట్లు పేర్కొన్నారు. 1905వ సంవత్సరం ఆగస్టు 7న స్వదేశీ వస్తువుల బహిష్కరణపై జరిగిన సమావేశంలో విదేశీ వస్త్రాలు బహిష్కరించడంతో పాటు దేశీయ ఉత్పత్తుల వినియోగానికి పిలుపునిచ్చారని, అలా విదేశీ వస్తు బహిష్కరణల కీలకరోజైన ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో మగ్గాలపై బట్టలు నేసే కార్మికులు చాలామంది ఉన్నారని, మహదేవ్ పూర్ మండలంలో దసలి పట్టుతో నేసే బట్టలు విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు వర్కు షెడ్ ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞాపనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మని అన్నారు. చేనేత రంగంలో విశిష్ట కృషి చేసిన చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. చేనేత దినోత్సవంపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పద్మశాలి సంగం అధ్యక్షులు భీమనాధుని సత్యనారాయణ, చేనేత సహకార సంఘం సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలను ధరిస్తూ ప్రాధాన్యతను చాటుదాం

-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త :

చేనేత వస్త్రాలను ధరిస్తూ ప్రాధాన్యతను చాటాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పిలుపునిచ్చారు. గురువారం జనగామ మున్సిపల్ కార్యాలయంలో ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీసంవత్సరం ఆగస్టు 7న మనం జాతీయ చేనేత దినోత్సవంని జరుపుకుంటామని, 1905లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, ఈ రోజు భారతీయ చేనేత పరిశ్రమలో పనిచేస్తున్న లక్షలాది కార్మికుల కృషికి, నైపుణ్యానికి ప్రోత్సాహం అందిస్తూ ముందుకు పోతున్నామన్నారు. భారతదేశపు చేనేతరంగం




మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపమని, గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా మహిళలకు ఉపాధి కల్పిస్తూ, స్వావలంభనకు మార్గంవేసే ఈ రంగం, దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మనమందరం చేనేత వస్త్రాలు ధరించి చేనేతను ప్రోత్సహించాలన్నారు. నేతన్నల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు చౌడేశ్వరి, జిల్లాలోని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డుమ్మా టీచర్‌ను విధుల నుంచి తొలగించాలి

**-డిఈఓను సస్పెండ్ చేయాలి..**

**-తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**

*మల్హర్‌రావు, ఆగస్టు 7, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ మండలంలోని పెద్దతూండ్ల గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న పిన్నింటి వేంకటేశ్వర్ రావు గత మూడేళ్ళుగా పాఠశాలకు రాకుండా ప్రయివేటు వ్యాపారాలు చూసుకుంటూ,ప్రభుత్వ సెలవుల్లో మాత్రమే వేతనం పొందుతున్న అతన్ని వెంటనే విధుల్లో నుంచి తొలగించి,అతనికి కొమ్ము కాస్తున్న జిల్లా డిఈఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



ప్రభుత్వం చేపట్టిన మ్యాచువల్ ట్రాన్స్ పర్ లో భాగంగా 21, జూన్,2022లో జాయిన్ అయిన వేంకటేశ్వర్ రావు 2024 జూన్ 12 వరకు దాదాపు 28 నెలలుగా లాంగ్ లివ్ పెడుతూ,ఆయన స్థానంలో వేరే ఉపాధ్యాయులను జాయిన్ కాకుండా వేకెన్సీ ఇవ్వకుండా చదువుల్లో విద్యార్థులకు నష్టం చేసిన, ఇతగాడి చరిత్రను స్థానిక ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ లకు జిల్లా డిఈఓ కు పంపిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఉపాధ్యాయ వృత్తికి మచ్చ తెచ్చే ఇతనివద్ద నుంచి జిల్లా విద్యాధికారి మామూళ్లు తీసికొని చూసిచూడనట్లుగా చేయడం సరికాదన్నారు.అటు ప్రయివేటు వ్యాపారాలు చేసుకుంటూ, ఇటు ప్రభుత్వ ఉద్యోగాన్ని కాపాడుకుంటూ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ వస్తున్న ఇతనికి జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు వతాస్తు పలకడంపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.మంత్రి ఇలాకాలో ఇలాంటి ఉపాధ్యాయులు ఉండడం,అదికూడా మూడేళ్ళుగా విద్యాశాఖ నిద్రమత్తులో జోగడం విస్మయానికి గురిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యుఐఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక కో -కన్వీనర్ అయితే బాపు, తుడుం దెబ్బ జిల్లా నాయకుడు దయ్యం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## 13న ఫెన్షన్ పెంపుకై ఛలో హైదరాబాద్

*మల్హర్‌రావు, ఆగస్టు 7, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచెర్ల మరియు మల్లారం గ్రామంలో గురువారం పెన్షన్ల పెంపుకై చలో హైదరాబాద్ కార్యక్రమం పై మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ల పెంచాలని డిమాండ్ చేశారు. పెన్షన్ల పెంపు కోసం ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ హాజరై తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో పెన్షన్లు పెంచుతామని హామీలు ఇచ్చి, ఆశ చూపి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న పెన్షన్లు పెంచకపోవడం దారుణమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం శంకరన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు ఖమ్మం పల్లి సందీప్, మంథని మధుకర్ గడ్డం లక్ష్మయ్య , సందీప్ మాదిగ కన్నవేణ లక్ష్మణ్, రాజయ్య, రాజేందర్, బొంతల కుమార్, శరత్, ఇందారపు సుమన్, కేసారపు వంశీ, విజయకుమార్, కుసుమ రవి, కందికొండ నరసయ్య, మంతెన సమ్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో సమావేశంలో 42% బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలి

**-యాదవ సంఘం ఉపాధ్యక్షులు రాగం ఐలయ్య యాదవ్**

*మల్హర్‌రావు, అక్టోబర్ 7, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో యాదవ సంఘం మండల ఉపాధ్యక్షులు రాగం ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు కుంట రవీందర్ యాదవ్ ఆదేశాల ప్రకారం భారతదేశంలో స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతుంది ఇప్పటివరకు బీసీలను బానిసలు లాగానే ప్రభుత్వాలు చూస్తున్నాయి అని ,బీసీలను రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి మాత్రమే ఓటును వాడుకుంటున్నారని అన్నారు.గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ 34 శాతం ఉన్న రిజర్వేషన్ను 23 శాతానికి తగ్గించి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన చేపట్టడం జరిగిందని దానికి అనుగుణంగా అసెంబ్లీలో 42% బీసీ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తో ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగిందని అట్టి బిల్లును కేంద్రం రాజ్యాంగ సవరణ చేసి కేంద్రం పార్లమెంట్లో బీసీ బిల్లు వెంటనే ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు.బీసీ బిల్లుకు సహకరించని రాజకీయ పార్టీలు చరిత్రలో బీసీ ద్రోహుల మిగులుతారని ఐలయ్య అన్నారు.

## లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎస్.శాలిని**

*మహబూబాబాద్ టౌన్,ఆగస్టు7,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత న్యాయ సేవలు, లోక్ అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శాలిని తెలిపారు. గురువారం సాయంత్రం కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన న్యాయ సదస్సులో ఆమె మాట్లాడుతూ ఖర్చులేని సులభమైన పరిష్కార ప్రక్రియ లోక్ అదాలత్ అన్నారు. అదేవిధంగా ఇంతకు ముందు కోర్టు వరకు రాని వివాదాలను న్యాయ సేవాధికార సంస్థ ప్రీ లిటిగేషన్ విధానంలో పరిష్కరిస్తుందని ఆమె తెలిపారు. సుప్రింకోర్టు, హైకోర్టులు ఆంగ్లభాషలో వెలువరించిన తీర్పులను కృత్రిమ మేధస్సు పద్ధతి ద్వారా ప్రాంతీయ భాషలోకి అనువదించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఉన్నత న్యాయస్థానాల తీర్పులు అందరికి అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ సునిత తదితరులు పాల్గొన్నారు.

## నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలి

**-షీ టీం ఎస్సై సునంద**

*మహబూబాబాద్ టౌన్,ఆగస్టు7,ప్రభాతవార్త:*



నేటి సమాజంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని షీ టీం ఎస్సై సునంద అన్నారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని కంకరబోర్డ్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్‌టీచింగ్, గుడ్‌టచ్ బాడ్ టచ్‌లపై అవగాహన పెంచుకోవాలని, ముఖ్యంగా మహిళలు పెస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత వివరాలు పోస్టుచేయరాదన్నారు. సైబర్ నేరాల జరిగితే టోల్ ఫ్రీ నెంబర్1930కి పిర్యాదు చేయాలని వివరించారు. అపరిచిత వ్యక్తుల నుండి కాల్స్ వస్తే స్పందించవద్దని, అసభ్యంగా ప్రవర్తిస్తే షీ టీం నెంబర్ 8712656935నెంబరకు సమాచారం అందించాలన్నారు. పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఆపద సమయంలో పోలీస్ డయల్ 100 సేవలు వినియోగించుకోవాలన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టార్ మాలోతు కోట్యనాయక్, ఉపాద్యాయ బృందం, షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, సౌభాగ్య, రమేష్, భరోసా స్టాఫ్ జ్యోష్ణ, రేణుక పాల్గొన్నారు.

## కేజీబీవీ వసతి గృహాలు, హాస్టల్ల నిర్వహణపై సమీక్షా

*భూపాలపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ), హాస్టల్స్, వసతి గృహాల నిర్వహణ, విద్యార్థుల భోజన సౌకర్యాలు, సమస్యల పరిష్కారంపై సమీక్షా సమావేశాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు. విద్యార్థులకు సరైన భోజన మెనూ,నీటి సదుపాయాలు,భద్రత, నర్సుల నియామకం వంటి అంశాలపై ఎమ్మెల్యే పలు కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు పట్ల ఆశాజనకంగా ఉండాలి. వారికి విద్యతో పాటు హాస్టల్ సదుపాయాలు, ఆహారం, ఆరోగ్య పరిరక్షణను సమర్థంగా అందించడం మన బాధ్యత. అదనంగా ఇటీవల తన సందర్శనలో గమనించిన కొన్ని లోపాలపై ఆయన అధికారులకు సూచించారు. మీకు ఏమైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలని నేను మీ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని, వారి ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిరక్ష   ్యం్ల సహించబోమని స్పష్టం చేశారు. అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్షి   ్మ , జిల్లా విద్యా శాఖ అధికారి రాజేందర్, మండల విద్యా అధికారులు పాల్గొన్నారు.

## మస్టర్ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలి

**-రికార్డ్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు నవీకరణ చేయాలి..**

**-డిఆర్‌డిఓ బాలకృష్ణ**

**-చిన్న తప్పులకి రూ.8,0814గా ఫెనాల్టీ విధింపు**

*కాటారం, ఆగస్టు 7, ప్రభాతవార్త*




15వ విడత సామాజిక తనిఖి ప్రజావేదిక సమావేశాన్ని కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా వెజ్ పేమెంట్‌లో నాలుగు కోట్ల 8269, మెటీరియల్ నాలుగు కోట్ల9లక్షల61వేల996 రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. సమావేశానికి ముఖ్య అధికారిగా డిఆర్‌డిఓ బాలకృష్ణ హాజరై మాట్లాడారు. మస్టర్ నిర్వహణ పొరపాట్లు లేకుండా చూడాలని, రికార్డ్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు నవీకరణ చేయాలని ఆదేశించారు. చిన్న తప్పులకి 80814 పెనాల్టీ రూపాయలు విధించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎన్ఆర్ఇజిఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య హాజరు అయ్యారు. ఇందులో జిల్లా విజిలెన్స్ అధికారి రూబిన బేగం, అంబుడ్స్ మెన్ శ్రీనివాస్, క్వాలిటీ కంట్రోలర్ ధరమ్ సింగ్, ఎంపిడిఓ అడ్డూరి బాబు, ఎస్ఆర్‌పి కవిత, ఏపీవో నేరడ వెంకన్న, సామాజిక తనిఖీ డీఆర్పీలు, టీఎలు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## సూపర్డెంట్ కు సన్మానం చేసిన నర్సింగ్ ఉద్యోగస్తులు

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 06, ప్రభాతవార్త :*



ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రాజేంద్రప్రసాద్ కు శాలువాతో సన్మానం చేసి శుభా కాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సింగ్ సూపర్డెంట్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్, నర్సింగ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# మోతే సదానందంకు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 7 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ, వైస్ ఛాన్సలర్ పేషి ఆఫీస్ సబ్ ఆర్డినేట్ మోతే సదానందం, తెలంగాణా బాషా, సాంస్కృతిక శాఖా వరంగల్ జే.బి. కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ అద్వర్యంలో తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్ తెలంగాణా బుక్అఫ్ రికార్డ్స్ కొరకు వరంగల్ పోతన విజ్ఞాన పీఠంలో నిర్వహించిన"సకల కళల సంబరాల జాతర -2025" లో పాల్గొని గౌరవ ప్రశంస పత్రాన్ని పొందిన సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అభినందించారు. ఉద్యోగులలో ఉన్న ఆసక్తి వారి పని ఉత్పాదకతలో మరింత పెరగటానికి దోహదపడుతుందని, వారిలో ఉన్న సృజన, కళాత్మకత వారి ఉద్యోగ విధులకు చాల ఉపయోగపడుతుందని వైస్ ఛాన్సలర్ అన్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు మోతే సదానందంను అభినందించారు.

# కేయూలో రక్షాబంధన్ వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 7 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర మహిళా ఉద్యోగినులు డాక్టర్ ఎస్. సుజాత, బి. కృష్ణవేణి ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో ముందస్తుగా రక్షాబంధన్ పండుగను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ హబీబుద్దిన్‌లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి "విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి తోడ్పాటు అవసరం. ఉద్యోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు, అవకాశాలు అందుబాటులో ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్ ఆర్. శ్రీలతాదేవి, సూపరింటెండెంట్‌లు హేమా రాణి, పి.నర్మద, ఎస్. పద్మావతి, ఇతర విభాగాల మహిళా సిబ్బంది పాల్గొన్నారు. వారు తమతో పని చేసే పురుష ఉద్యోగులకు రాఖీలు కట్టి, స్వీట్లు పంచారు. డిప్యూటీ రిజిస్ట్రార్ పి. శ్రీధర్, సహాయ రిజిస్ట్రార్‌లు డాక్టర్ కోలా శంకర్, డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆబాద్ లయన్స్‌చే ట్రై సైకిల్ వితరణ

జనగామ టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త :

జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన దివ్యాంగుడైన అవసరార్థుడు అచ్చి నర్సయ్య కు లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ పక్షాన 9వేల రూపాయల విలువైన ట్రై సైకిల్ కొని వితరణ చేశారు. ఇటీవల జిల్లా గవర్నర్ లయన్ డా.కె. చంద్రశేఖర్ ఆర్య జనగామ సందర్శించిన సందర్భంగా అవసరార్థుని విజ్ఞప్తి మేరకు జిల్లా గవర్నర్ సూచన ప్రకారం ఆబాద్ లయన్స్ క్లబ్ సభ్యుడు రీజియన్ చైర్మన్ లయన్ రామిని శ్రీనివాసులు ఆర్థిక సహాయం చేసి గురువారం ఉదయం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కారంపూడి సత్యనారాయణ, కార్యదర్శి పులుగం సురేష్, రీజియన్ చైర్మన్ లయన్ రామిని శ్రీనివాసులు, పూర్వ జిల్లా గవర్నర్లు లయన్ డా. డి. లవకుమార్ రెడ్డి, లయన్ కన్న పరశురాములు, పూర్వ రీజియన్ చైర్మన్ లు లయన్ కె. రాజశేఖర్ రెడ్డి, ఏ. బిక్షపతి, పూర్వ జోన్ చైర్మన్ లయన్ శ్రీభాస్యం రఘు, గ్రామ ప్రముఖులు బాల్దే సిద్దిలింగం తదితరులు పాల్గొన్నారు.



# కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులసంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 7 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల", కాకతీయ యూనివర్సిటీ శీది/శీగి ఉద్యోగుల సంఘం ఎన్నికల నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ ఆఫీసర్, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల గురువారం విడుదల చేశారు. 2025-28 కాలపరిమితికి గల ఈ ఎన్నికల ద్వారా ఒక అధ్యక్షుడు, ఇద్దరు ఉపాధ్యక్షులు, ఒక ప్రధాన కార్యదర్శి, ఇద్దరు సంయుక్త కార్యదర్శులు, ఒక ట్రెజరర్, 8మంది కార్యవర్గ సభ్యుల ప్రతినిధులను ఎన్నుకోనున్నారు. ఎన్నికల షెడ్యూల్, నామినేషన్ల సమర్పణ తుది తేదీ ఈనెల 12న సాయంత్రం 5గంటల వరకు, నామినేషన్ల పరిశీలన అదే రోజు సాయంత్రం 6:00 గంటలకు, నామినేషన్ ఉపసంహరణకు గడువు 13న సాయంత్రం 4గంటల వరకు పోటీదారులకు గుర్తుల కేటాయింపు అదే రోజు సాయంత్రం 6గంటలకు, అనంతరం ఎన్నికల నిర్వహణ ఆగష్టు 22 ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఉంటుంది అని, యూనివర్సిటీ కాలేజీ, వరంగల్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, సుబేదారి, హనంకొండ, యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, కొత్తగూడెం ఎన్నికల కేంద్రాలు ఉన్నాయి, ఈ వివరాలను ఆచార్య రాజేందర్ కట్ల విడుదల చేసిన అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# పర్వతగిరి పోలిస్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీసీ

పర్వతగిరి, ఆగస్టు 7, ప్రభాతవార్త



పర్వతగిరి సర్కిల్ ఆఫీస్‌ని గురువారం ఈస్ట్‌జోన్ డీసీసీ అంఖిత్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందిని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసి సూచనలు సలహాలు ఇచ్చారు. ఎసిపి మామునూరు ఎన్ వెంకటేష్, సీఐ బి.రాజగోపాల్, ఎస్ఐలు బి.ప్రవీణ్, సురేష్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# అన్నారం దర్గా టెండర్ వాయిదా

పర్వతగిరి, ఆగస్టు 7, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ప్రముఖ యాత్ర స్థలం అన్నారం యాకుబ్ శావలి బాబా దర్గా టెండర్ వాయిదా పడింది. గురువారం నాడు హైదరాబాద్ లోని హజ్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్‌లో ఒక్కరు కూడా తమ టెండర్ వేయలేదు. అన్నారం గ్రామానికి చెందిన అఖిల పక్ష నేతలు అందరు కలిసి టెండర్ దారులతో మాట్లాడి దర్గా టెండర్ ను అధిక ధరకు వేసి భక్తులను ఇబ్బందులకు గురి చేయొద్దని వారు కోరగా టెండర్ పాటలో ఎవరు పాల్గొనలేదు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నేతలు ఎరగని మనోహర్, ఎస్ కే షబ్బీర్, గొడుగు బిక్షపతి, సాంబయ్య, రామసాని కృష్ణ, రాపోలు యాకయ్య, గౌస్, గాడిపల్లి బంటీ, సారంగపాణి, మల్లయ్య, పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పంచాయితీ బిల్డింగ్

అశ్వాపురం (ప్రభాత వార్త)

మండలంలోని నెల్లిపాక గ్రామ పంచాయతీ బిల్డింగ్ శిథిలావస్థ లో ఉంది.ఈ బిల్డింగ్ ను 1970 వ సంవత్సరం లో నిర్మించారు.అప్పట్లో నెల్లిపాక ఉమ్మడి గ్రామ పంచాయతీ గా వున్నప్పుడు పియర్స్ లేకుండా డంగ్(సున్నపురాయి మిశ్రమం) తో నిర్మించిన గోడలపై స్లాబ్ తో బిల్డింగ్ ను నిర్మించారు.అనంతరం పలు దఫాలుగా వచ్చిన గోదావరి వరదల తాకిడికి కూడా గురైనది.ఇప్పటికీ సుమారు బిల్డింగ్ నిర్మించి సుమారు యాభై అయిదు సంవత్సరాలు కావటంతో ఈ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకొని కొంత కొంత భాగం కూలిపోతుంది.ఈ బిల్డింగ్ లో గ్రామ పంచాయితీ నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని భయంతో చేయవలసి వస్తుందని. ఎప్పుడు కూలిపోతుందో అని భయభ్రాంతులకు గురవుతున్నామని,నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అధిక మెజార్టీ తో సత్తా చాటాలి

## మండల పార్టీ అధ్యక్షులు.. శ్రీకాంత్ యాదవ్.

ప్రభతవార్త ఎల్కతుర్తి

మండలంలోనిఈరోజు దామర గ్రామంలో ప్రతి ఒక్కరూ గడపగడపకి వెళ్లి కేంద్ర సంక్షేమ పథకాల గురించి సమీక్షి ంచుకుంటూ ప్రతి ఒక్కరికి తెలియపరచాలి అలాగే మన మోడీ గారు వివిధ దేశాలలో అంకిత భావం కలిగి ఉన్న మోడీ గారు ఎంతో బలమైన నాయకుడు వారు రామమందిర్ స్థాపించినవారు అలాగే నిరుపేదలకు ప్రతి ఒక్క రేషన్ కార్డు పైన ఉచిత బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది అలాగే స్మశాన వాటిక అలాగే వీధిలైట్లు మరియు డ్రైనేజ్ మరియు వాపస్ యోజన పథకం ద్వారా ఇల్లు కూడా ఇవ్వడం జరుగుతుంది అలాగే విద్యుత్ కొరత ఎవరికైతే ఉందో వారికి కూడా సోలార్ సిస్టం సబ్సిడీ కూడా కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది అలాగే ముద్ర లోన్స్ ఇస్తుంది అలాగే ప్రతి ఒక్క రైతుకి ప్రతి ఏటా పిఎం కిసాన్ 6000 చొప్పున అందజేయడం జరుగుతుంది రైతులకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కూడా 2089 నిర్ణయించడం జరుగుతుంది వ్యవసాయ రంగానికి పనిముట్ల కోసం సబ్సిడీ ధర అందజేయడం జరుగుతుంది రైతులకు ఎరువులు కూడా సబ్సిడీ ద్వారా యూరియా మరియు 2020 డిఏపి ఇతర ఎరువుల పైన కూడా కేంద్రం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది మరియు 100 రోజుల ఉపాధి హామీ కూడా నిరుపేదలు కూలి పని కోసం వెళ్లిన వారికి కూడా కేంద్ర నుండి డబ్బులు ఇవ్వడం జరుగుతుంది అలాగే ప్రతి ఏటా మొక్కల పెంపకం ద్వారా గ్రామపంచాయతీకి మొక్కల పంపిణీ కూడా చేయడం జరుగుతుంది గ్రామ సడక్ యువజన పథకం ద్వారా వంతెనలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది అలాగే జాతీయ రహదారులు కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుంది అలాగే పాకిస్తాన్ వారు మన భారతదేశంలో కి వచ్చి ముస్లిమా హిందువా అని అడిగి చంపినారు వారిని మోడీ గారు ఊరుకోలేదు సింధూర్ అనే పేరుతో పాకిస్తాన్ కి ఉగ్రవాద సారాలని ధ్వంసం చేశారు అలాగే నిన్నటికి నిన్న చంపిన వారిని కూడా మట్టుబెట్టారు ఉచిత గ్యాస్ సిలిండర్ పైన కూడా కేంద్ర ప్రభుత్వం 500 రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో ఉన్నాయి కానీ ఇవన్నీ కూడా మన బీజేపీతోనే సాధ్యం అని మనం ప్రతి ఒక్కరికి గడపగడపకు వెళ్లి సమీక్షి ంచి వారి సందేహాన్ని తెలుసుకోవాలి ప్రతి ఒక్కరి స్థితి గతి ఎలా ఉంది ఎలా అయితే బాగుంటుంది ఎలా అయితే ముందుకు కొనసాగా సాగుతాం అనే దాని గురించి దిశా నిర్దేశంగా మనం కొనసాగాలి రాబోయే స్థానిక ఎలక్షన్ లో ఇలా అయితే ముందుకు కొనసాగుతాం అనే దాని గురించి మనం ముందుకు కొనసాగాలి అలాగే మన దామెర గ్రామంలో నిన్నటికి నిన్న కూడా సుధాకర్ దొర ఇంటి వద్ద నుండి కోమ్మిడి మోహన్ రెడ్డి కొట్టం వద్ద వరకు కూడా సిసి రోడ్ నిర్మాణం జరిగింది అలాగే కంప నాగరాజు ఇంటి నుండి నరిగె రాజు ఇంటి వద్ద వరకు కూడా సిసి రోడ్ నిర్మాణం జరిగింది అలాగే ఐదో వార్డులో నీటి కొరత బాగా ఏర్పడడం వలన మనం శ్రీ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అంబిరి రాములు ఇంటి వద్ద బోర్వెల్ వేయడం జరిగింది ఇలా మరెన్నో మన గ్రామ అభివృద్ధి కోసం మనం ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ గారి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి ఇలా మనం ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పనిచేసి సత్తా చాటాలి స్థానిక ఎలక్షన్లో కూడా ఇలాగనే మన కొనసాగాలి ప్రతి ఒక్కరం గడపగడపకు వెళ్లి ప్రచారం చేయాలి ఏది అయినా బీజేపీతోనే సాధ్యం అని సమక్షి ంచారు...



## బీటీరోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు

రఘునాథపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :



స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ట్రైబల్ వెల్ఫేర్ విధుల నుండి రఘునాథపల్లి మండలంలోని పలు గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం సుమారు రూ.9కోట్ల నిధులు మంజూరయ్యాయని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు తెలిపారు. ఈ నిధులతో ఫత్తేషాపూర్ నుండి లక్ష్మీతండ జిగుట్ట వరకు, వీరారెడ్డి తండా నుండి అశ్వరావుపల్లి వెళ్లే బ్యాలెన్స్ వర్క్, దుబ్బ డి తండా నుండి లోక్యతండా వరకు, అలాగే సేవలాల్ తండాకు మంజూరు కొరకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. త్వరలోనే కడియం శ్రీహరి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. గురువారం రాంబాబు అధికారులతో కలిసి రోడ్లను పరిశీలించినట్లు తెలిపారు. అలాగే అశ్వరావుపల్లి నుండి జీడికల్లు వెళ్లే కాలువ ద్వారా ఫతేషాపూర్‌కు వచ్చే చెరువు నింపే కాలువను పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాపార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, గొట్టం భాస్కర్ రెడ్డి. హయ్యద్‌ఆలీ. గాజులపార్టీ విరోజి, గొట్టం కరుణాకర్‌రెడ్డి, ఆక్కనపల్లి సత్యనారాయణ, ఇంగే మోహన్, శివరాత్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపీఎంగా మాదారపు రవి

బచ్చన్నపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :



బచ్చున్నపేట మండల నూతన ఏపీఎంగా మాదారపు రవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు స్థానికంగా ఉన్న ఏపీఎం కొత్తపల్లి నాగేశ్వరరావు లింగాలఘన్పూర్ మండలానికి బదిలీ కావడం జరిగింది. మండల నూతన ఏపిఎం రవి కి సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. సిసిలు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణే లక్ష్యంగా పనిచేయాలి

నర్మెట, ఆగస్టు 7 ప్రభాతవార్త :



సిబ్బంది నులిపురుగుల నివారణ లక్ష్యంగా చర్యలు చేపట్టాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ సుకన్య తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఆగస్టు 11న పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యక్రమంలో ఏఎన్ఎంలకు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశాలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎంఓ దేవికా సూపర్వైజర్లు భాగ్య, పద్మావతి, ఏఎన్ఎంలు సుల్తానా బేగం, గాదెర కరుణ, కమలా, సరిత, విజయశాంతి, అమృత, అనిత, కమలమ్మ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధినుంచి ఆర్థికసాయం అందచేత

చిల్పూర్, ఆగస్టు 7 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన నామల రవి భార్య సరిత గత కొన్నిరోజుల క్రితం అనారోగ్య రిత్యా హాస్పిటల్‌లో చికిత్స కొరకు ఎల్ఓసి మంజూరు చేయించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరికి తెలియజేయగా ఎమ్మెల్యే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నామల సరితకు 2.50లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. ఈసందర్భంగా గురువారం లబ్దిదారునికి ఎల్ఓసీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి రంజిత్ రెడ్డి, నామాలమల్లేష్, పశుల వెంకటేష్, నామాల రవి,పాల్గొన్నారు.

## నేడు శ్రీబుగులు వేంటేశ్వరస్వామి ఆలయంలో వరలక్ష్మీవ్రతం

చిల్పూర్, ఆగస్టు 7 ప్రభాతవార్త :

చిల్పుర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం అయినా శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ బి. లక్ష్మీప్రసన్న, ట్రస్ట్ బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ప్రకటించారు. శ్రావణమాసంలో ఆలయ ప్రాంగణంలో ఏటా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలు ఉదయం 10గంటల లోపు తమ పూజా సామాగ్రిని తీసుకొని ఆలయానికి చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా కూరు గుట్టలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నారని శ్రావణమాసంలో ఆలయ ప్రాంగణంలో ఏటా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలు ఉదయం పదిగంటల లోపు తమ పూజా సామాగ్రిని తీసుకొని ఆలయానికి చేరుకోవాలని సూచించారు.

## రైతు పక్షపాతి రేవంత్‌రెడ్డి

నర్మెట, ఆగస్టు 7 ప్రభాతవార్త :



రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి లక్ష్యమని డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి అన్నారు. వర్షాలులేక నీరు అడుగంటడంతో నాటువేసిన పొలాలు ఎండిపోతున్న విషయం తెలుసుకున్న జిల్లా పార్టీ అధ్యక్షుడు నియోజవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలతో నర్మెట మండలం కన్నెబోయిన గూడెం రిజర్వాయర్ లెఫ్ట్ కెనాల్ ద్వారా నర్మెట ఊర చెరువు, నల్ల చెరువులకు గురువారం సాయంత్రం డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గంగం నరసింహారెడ్డి మాట్లాడుతూ వర్షాలు పడక భూగర్భ జలాలు అడుగంటడంతో బోరు బావులలో నీరులేక వరి నాట్లు వేయలేక రైతులు నానా ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీసేల్ ఉపాధ్యక్షులు బాల్‌సింగ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, మండల కిసాన్ సేల్ అధ్యక్షులు చెవుల పరుశరాములు యాదవ్. మండల ప్రధాన కార్యదర్శులు కన్నెబోయిన రామకృష్ణ, గొల్లపల్లి బాలచందర్, నర్మెట గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీధర్, బొమ్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతిలాల్, కిషన్, జంగిటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

కాళేశ్వరం, ఆగస్టు 7, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయంలో నేడు శ్రావణ మాసం వరలక్ష్మీ సందర్భంగా ఉదయం 10గంలకు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈఓ ఎస్.మహేష్ ప్రకటనలో పేర్కొన్నారు. కావున కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## ముర్రుపాలతో బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది..

### -మహదేవపూర్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి

### -ముగిసిన తల్లి పాల వారోత్సవాలు

మహదేవపూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా మహదేవపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రాజెక్టు అధికారిణీ ఆర్.రాధిక రెడ్డి ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశం,ఇ వారు మాట్లాడుతూ..బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే పాలను ముర్రుపాలు(కొలస్టం) అంటారని తెలిపారు. ముర్రుపాలతో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని ఇవి అమృతంతో సమానమన్నారు. డెలివరీ(నార్మల్, సీజేరియన్) అయిన వెంటనే ముర్రుపాటు పట్టించాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు సుకన్య, హెడ్‌నర్సింగ్ ఆఫీసర్ బాలమణి, ఐసిటీసీ కౌన్సిలర్ గాదె రమేష్, సూపర్‌వైజర్ నాగరాణి, రమాదేవి, భాగ్యలక్ష్మీ, వీణ, పోషణ్ అభియాన్ స్వప్న, నర్సింగ్ ఆఫీసర్ శ్రీలత, ఏఎన్ఎం రమాదేవి, అంగన్‌వాడీ టీచర్ సత్యవాణి, సుజాత, నాగలత, ఫర్జానా బేగం తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

మహాముత్తారం, ఆగస్టు 7, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని స్తంభంపల్లి(పీకె) గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రైమరీ పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ సుల్తాన్ పాషా, స్కూల్ టీచర్ నవీన్, సదర్ లాల్, అంగన్వాడీ టీచర్ రేణు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రూ.2.50లక్షల ఎల్ఓసి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పునగుర్తి సరోజనకు రూ.2.50లక్షల ఎల్ఓసి మంజూరు అయ్యింది. సరోజన అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వైద్య ఖర్చులకు సహాయం అందించాలని మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంది. దీంతో సిఎంఆర్ఎఫ్ ద్వారా ఈ ఎల్ఓసి మంజూరు అయ్యింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సరోజన కుటుంబ సభ్యులకు ఈ ఎల్ఓసిని మంత్రి ఆసుపత్రి సహాయకుడు అందజేశారు. వైద్య ఖర్చులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా సరోజన, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.